1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం | అక్టోబర్08, 2023 | www.navatelangana.com

ఆశ్రమ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-పెద్దవూర

పరీక్షలు దగ్గర పడుతున్నందున మండల కేంద్రంలోని బాలికల గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ జిల్లా అధికారి ఎస్పీ.రాజ్‌కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగది ,డార్మెటరీ మరియు పాఠశాల గదులను, మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి సంబంధించిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పరీక్షలు దగ్గర పడుతున్నందున వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలంటే భయం లేకుండా చూసే బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని స్పెషల్ క్లాసులు నిర్వహించి100 శాతం ఉత్తీర్ణత సాధించేలా పిల్లలను సన్నద్ధం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎండీ బాలాజీ నాయక్, సంక్షేమ అధికారి బాలకృష్ణ, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, షబ్బీర్, కృష్ణ, సైదులు, సురేందర్, శ్రీను నాయక్, శాంతి, సంధ్య, వర్కర్లు కమలి, నాగేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో రూ. 26 కోట్లతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మెయిన్ సెంటర్ లో జంక్షన్, డివైడర్, ఫుట్ పాత్ పై టైల్స్ ఏర్పాటు పనులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులతో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సుశాల రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- పలు మండలాలలో కలెక్టర్ విస్తృత పర్యటన

నవతెలంగాణ-దేవరకొండ

ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం దేవరకొండ డివిజన్‌లో డిండి, చందంపేట, నేరేడు గోమ్ము, దేవరకొండ మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. చందంపేట, నేరేడుగొమ్ము, తహశీల్దార్ కార్యాలయంలను తనిఖీ చేశారు. మండలాలలో ధరణి పోర్టల్‌లో భూ సంబంధిత సమస్యలు, టీఆర్.33 లో రైతులు దరఖాస్తు చేసుకున్న పెండింగ్ దరఖాస్తులపై తహశీల్దార్‌లతో సమీక్షించారు. చందంపేట మండలం లో పెండింగ్ ధరణి దరఖాస్తులపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవితో సమీక్షించారు. నేరేడు గొమ్మూమండలంలలో పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించి పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో కూడా విచారణ చేసి ధృవీకరణ చేసుకోవాలన్నారు. నేరేడు గొమ్ములో ఓటర్ జాబితా గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చందంపేట పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడారు. జ్వరం తో పీహెచ్‌సీకి వచ్చామని వారు తెలిపారు. ఏఎన్‌సి చెకప్‌కు వచ్చే మహిళలకు



తప్పనిసరిగా భోజనం అందించాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

దేవరకొండ ఏరియా ఆస్పత్రి తనిఖీ

దేవరకొండ ఏరియా ఆస్పత్రి క్యాజువాలిటీ, ఐసీయూ, పురుష, మహిళా వార్డులు, లేబర్ రూం, ఉచిత డయాలిసిస్ వార్డ్‌ను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు, రోగులకు, సహాయకులకు అందిస్తున్న ఆహారం గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో ప్రసవాలు నిర్వహించిన వారికి కేసీఆర్ కిట్ వస్తోందా అని అడిగారు. ఐసీయూ వార్డ్ 12 గది మూసి ఉండడం చూసి వెంటనే రోగుల వైద్య సేవలకు ఉపయోగించాలని ఆదేశించారు. ఎస్ఎన్‌సీకి వచ్చిన వైద్య పరికరాలను వెంటనే ఉపయోగించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్‌డీఓ శ్రీరాములు, ఆసుపత్రి సూపరింటెంటెంట్ డాక్టర్ ఎస్.రాములునాయక్, ఆయా మండలాల తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం అల్పాహార పథకం తనిఖీ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా సీఎం అల్పాహార పథకం ద్వారా మెనూ ప్రకారం ఉదయం పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దేవరకొండ పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పహార పథకం అమలు తీరు తనిఖీ చేశారు. అల్పహారం చేస్తున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంట్లో తిన్నారా, ఎలా వుంది అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పరిశుభ్రత, ఆరోగ్యకర వాతావరణంలో పాటిస్తూ పోషక ఆహారం అందించాలని, త్రాగు నీరు అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం కూడా సక్రమంగా అందించాలని సూచించారు. వంట ఏజెన్సీ సమస్య లేకుండ చూడాలని ఆర్‌డీఓను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆండీఓ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ఎంఈఓ మాతృ నాయక్, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి ,తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులారా ఏకంకండి

- డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నిరుద్యోగులారా ఏకంకండి అని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ముడవత్ రవినాయక్ పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీఎస్పీఎస్సీ చైర్మెన్ అయినా జనార్దన్‌రెడ్డి, కార్యవర్గం మొత్తం సభ్యులను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వారి మీద క్రిమినల్ కేసులు బుక్ చేసి వాళ్ళ స్థిర చరాస్తులను వేలం వేసి గ్రూప్ వన్ రాసిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. టీఎస్‌పీఎస్‌సీలో పని చేసే ఉద్యోగులు రాజకీయనాయకుల వత్తిళ్లకు తలొగ్గకుండా వారి ఉద్యోగ ధర్మాన్ని పాటించాలన్నారు. కావున ప్రతి గ్రామంలో ఉన్న నిరుద్యోగులు సొంత గ్రామాలలో విలేజ్ పేరుతో ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంఘాన్ని విలేజ్‌లోని నిరుద్యోగులందర్నీ ఒక తాటి పైకి తీసుకురావాలన్నారు. ఒక్కతాటిపైకి తెచ్చాక ఇల్లు ఇల్లు తిరిగి బిక్షాటన చేస్తూ రాబోయే ఎలక్షన్లలో కేసీఆర్‌కు ఓటు వేయకుండా వారికి తెలంగాణలో జరుగుతున్న దోపిడి గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డీవైఎఫ్‌ఐ నాయకులు నాగేంద్ర ప్రసాద్, బాబు నాయక్, నాగేశ్వర్ నాయక్, పాతని శ్రీను, వినోద్ నాయక్, ఆశీర్వాదం, పాషా, నాగేశ్వరరావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

అల్పాహార పథకం అమలుకు అందరూ సహకరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నియోజకవర్గ స్థాయిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాబడిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల షాబునగర్ శనివారం (రెండవ రోజు) అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధాకలితో పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులకు అనేక పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించుటకు విద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారు రోజువారి మెనూ ప్రకారం ముడి పదార్థాలను సమకూర్చుకొని నాణ్యతతో రుచికరముగా తయారు చేసి పిల్లలకు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఆర్డీఓ బీ.చెన్నయ్య, జిల్లా సివిల్ సప్లై అధికారి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంఈఓ బాలాజీనాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, ప్రధానోపాధ్యాయులు సారయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె శనివారం 13 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్గాలకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని జాబ్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అరులైన వారికి పదోన్నతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి పట్టణ నాయకులు లక్ష్మీనారాయణ, ఐద్వా సీనియర్ నాయకులు గాదె పద్మ జిల్లా నాయకురాలు కరిమునిస తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌కు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాలకు 18 వేల వేతనం అమలు చేయాలని శనివారం బస్టాండ్ సమీపంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆశల రాస్తారోకో వల్ల భారీ ఎత్తున వాహనాలు రాకపోకలు స్తంభించి పోవడంతో పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. ఆశాలు వర్కర్లను అరెస్టు చేసేందుకు మహిళా పోలీసు లేకపోవడంతో, అక్కడే ఉన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్యను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా ఆశాలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు నాగటి నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు బిజిలి లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శైలు, చిట్టి ,విమల ,విజయ, లలిత ,అంజమ్మ, మంజుల ,వెంకటమ్మ ,కళావతి, తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ

వేములపల్లి : ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న, వడ్డగాని సైదులు,ఆశా వర్కర్లు విగ్నేశ్వరి, సుజాత ,మణెమ్మ ,కోటమ్మ, కవిత, దేవకమ్మ ,రజిత, రేణుక, గోవర్ధన, సరిత తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : 13వ రోజు సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, భీమనపల్లి అరుణ, రామావత్ జయమ్మ, కోయ మంజుల, పల్లె కౌసల్య, లపంగి దుర్గమ్మ కాలం సుజాత తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, ఫిక్స్‌డ్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల నాయకురాలు మంత్రాల మంగమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు టీ. పార్వతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తిలో ఆశ వర్కర్ల 13వ రోజు రోజున సమ్మె సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో ఆశ వర్కర్లు అద్దంకి, నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు టీ.పార్వతమ్మ, పులమ్మ పుష్పలత, రవేల, సైదమ్మ రేణుకా, నిర్మల, వెంకటమ్మ, యాదమ్మ, రాజేశ్వరి, దనమ్మ, స్వప్న, మల్లేశ్వరి, మల్లమ్మ, కవిత, జ్యోతి,నాగమ్మ, సునిత, శైలజ,



నాంపల్లి

అరుణ, గిరిజ, రమణ, పద్మ, విజయ, చంద్రకళ, రుద్రమ్మ, వసంత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామీణ ప్రాంతాలలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సలహాలు, సూచనలు చేస్తూ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండే విధంగా కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి వారికి కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె దీక్ష శిబిరంలో ఆయన కూర్చొని ఆశా వర్కర్లకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము బిక్షం, మండల సీనియర్ నాయకులు గాదేపాక వేలాద్రి, దామెర సర్పంచ్ యాదగిరి, నాంపల్లి సంజీవ, టౌన్ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవతపల్లి అంజి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక సైదులు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదుల్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దామరచర్ల మండల కేంద్రంలో 13 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు శనివారం నుండి నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ దీక్షలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.వినోద్ నాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ సీనియర్ నాయకులు ఎస్ పాపా నాయక్ ఆశా వర్కర్స్ అధ్యక్షులు మహేశ్వరిలు పూలదండలు వేసి నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సీనియర్ నాయకులు ఎస్.పాపా నాయక్, ఆశ వర్కర్లు జయమ్మ, ఇందిరా, కళావతి, కవిత, పద్మ, సుజాత, శారద, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అల్పాహారంతో ఏకాగ్రత పెరుగుతుంది

నవతెలంగాణ-చండూరు

అల్పాహారం అందించడం వలన విద్యార్థులలో ఏకాగ్రత విద్యా ప్రమాణాలు పెరుగుతాయని నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏమంత కేశవ్ పటేల్ అన్నారు. శనివారం మండలంలోని బంగారుగడ్డ గ్రామంలోని స్థానిక జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో అల్పాహార కార్యక్రమాన్ని రెండవ రోజు విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. అల్పాహారం ఏర్పాటును శుభ్రంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటూ రుచికరమైన వంటతో పాటు నాణ్యత పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా అల్పారా బ్రేక్ ఫాస్ట్‌ను సద్విని చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఎంపీడీవో యాకూబ్ నాయక్, గ్రామ సర్పంచ్ పల్లె వెంకటయ్య,మండల ఎంఈఓ గురువరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించే వరకు సమ్మె



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ముఖ్యమంత్రి గౌరవ వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్‌తో సహా వేతనాలు చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలంగాణ ఆల్ హమాలి ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె శనివారానికి 10వ రోజుకు చేరుకుంది. కార్మికుల పట్ల ప్రభుత్వం తీరుపై కార్మికులతో కలిసి ఖాళీ ప్లేట్లు మోగిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అధికారులు కార్మికుల ఖాతాలో పెంచిన వేతనాలు, బిల్లులు పడుతున్నాయని, పనిలోకి రావాలని కార్మికులపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.

సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ మద్దతు

మధ్యాహ్న భోజన కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు తెలిపారు. డీఈఓ ఆఫీస్ ముందు జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరానికి శనివారం హాజరై మాట్లాడారు. పోరాటాలకు టీఎస్ యూటీఎఫ్ ప్రత్యక్షంగా పాల్గొంటూ మద్దతు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, రమణ, దండ పుష్పలత, వేముల ఇంద్ర, బొజ్జ అలివేలు, ఏకుల మహేశ్వరి, పందుల ముత్యాలి, కత్తుల రమణమ్మ, వంగూరి బేబమ్మ, కాశమ్మ, జాకటి లక్ష్మమ్మ, కొండ రాములమ్మ, జానమ్మ, చిన్నాల వెంకటమ్మ జడల నిర్మల, మేడి శంకరమ్మ, సింగపంగ



మిర్యాలగూడ

కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణ ఆటంకం లేకుండా చూడాలని, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గత పది రోజుల నుండి మధ్యాహ్నం భోజన కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు.

తిప్పర్తిలో...

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కిన్నెర సైదమ్మ పోలగోని యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తిలో మధ్యాహ్న భోజన కార్మికులు పదవ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల నాయకులు రుతమ్మ, బిక్షమమ్మ, రేణుకా, స్వప్న, పద్మ, వెంకటమ్మ, ప్రమీల, పిచ్చమ్మ, కౌసల్య, కలమ్మ, ఇంద్రమ్మ,నిర్మల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 18 రోజుకు చేరుకుంది. ఎండీఓ ఆఫీస్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు



చిట్యాలటౌన్

లక్ష్మీనారాయణ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు కరిమున్నిసా, మంగా, సైదమ్మ, టీ దుర్గా, ఆర్.మంగమ్మ, లాలితమ్మ, సరోజా, సైదమ్మ, చిట్టెమ్మ, మంగమ్మ లక్ష్మమ్మ, లక్ష్మి, సోనీ, హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం ఆర్డీఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సయ్యద్ మధ్యాహ్న భోజన జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి, జెర్రిపోతుల విజయలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జిల్లా యాదగిరి, వలపట్ల వెంకన్న, బంటు కళ్యాణి, ఎం రాధమ్మ, టి వరమ్మ, గోవిందమ్మ ఈశ్వరమ్మ, సోమ విజయలక్ష్మి, సైదమ్మ, నాగలక్ష్మి, దీవెనమ్మ, నవ్య, భాగ్యమ్మ, సువార్త శ్వేతాంజమ్మ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు పెంచాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండలం కార్యదర్శి పెంజర్ల సైదులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్య శాఖ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురారి మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జాల రమేష్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు కంకణాల శోభ, ఉపాధ్యక్షులు మాదగోని నాగమ్మ, కార్యదర్శి యాదమ్మ, పుట్ట ప్రమీల, కొప్పు మంగమ్మ, మాతంగి లక్ష్మి, చిత్రం కళమ్మ, గద్దపాటి లక్ష్మమ్మ, ఇంద్రకాంటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకపోతే నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు గ్యార శేఖర్, మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, జోగు శేఖర్, జోగు యోగి, మధ్యాహ్న భోజన కార్మికులు, బీఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కానిస్టేబుల్ 2023 పరీక్షలో సెలెక్ట్ అయిన ఏడుగురు అభ్యర్థులను జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సన్మానించినారు. శనివారం నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల జెడ్పీ స్టడీ సెంటర్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, పంచాయతీ మినిస్ట్రీస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ పాల సత్యనారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, మహిళా ప్రాంగణం డీఎం అనిత, స్టడీ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని అడివెంల గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకల క్ష్మీనర్సయ్య, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, సర్పంచ్ పెరమండ్ల పద్మ వెంకటయ్య ఎంపీఓ నవీన్, ఆర్ఐ కర్నాకర్ పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని అడివెంల గ్రామంలో నాలుగేండ్ల కింద ఉడుగు రాములు మృతి చెందగా వారి పిల్లలకు ఉడుగు హర్షవర్ధన్, ఉడుగు తన్వీష్‌కుమార్‌లకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించారు.



శివాలయం చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇటీవల పట్టణంలోని భీమలింగేశ్వరస్వామి శివాలయం నూతన చైర్మెన్‌గా ఎన్నికైన బెల్లంకొండ అమర్‌ను గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం శివాలయంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బెల్లంకొండ అమర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో శివాలయం మరింత అభివృద్ధి చేసి భక్తులు పెరిగే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, తండు సాయిరాంగౌడ్, పాండ్ల హుస్సేన్, కుక్కడపు నరసింహారావు, పులి గోవింద్ తండ్రి ఉపేందర్, వల్లపుదాసు కృష్ణ, పుట్ట నర్సింహ,త డు హరికృష్ణ, పండ్ల నాగరాజు, కోలా శ్రీనివాస్, బెల్లంకొండ ఉపేందర్, పుట్ట గోవింద్,వీరయ్య, పాల్గొన్నారు.



దళితులందరికీ దళితబంధు అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-నేరేడుచర్ల

అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకం ఇవ్వాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మండలంలోని దిర్శించర్ల గ్రామపంచాయతీ ముందు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం దిర్శించర్లలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దిర్శించర్లగ్రామంలో 170 మంది దళితులు అర్హులు ఉంటే కేవలం 16 మందికి మాత్రమే దళిత బంధు ఇవ్వటం ఏటని ప్రశ్నించారు. అర్హులైన దళితులందరికీ దళిత బంధు వెంటనే ఇవ్వాలని కోరారు. గ్రామంలో గృహలక్ష్మి పథకం అర్హులైన వారు 200 మంది పైచిలుకు ఉన్నప్పటికీ కేవలం 30 మందికి మాత్రమే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు బీసీబంధు రుణాలు కూడా అందరికీ ఇవ్వలేదని సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు,నాయకులకే ఇస్తున్నారని, మిగతా అర్హులకు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దోరేపల్లి వెంకటేశ్వర్లు, కుర్రి శ్రీను, నన్నెపంగా శ్రీను, కాసాని వెంకన్న, మాతంగి పుల్లమ్మ పాతకోటి జయమ్మ, పందిరి లలిత, నన్నెపంగా సైదులు, మాతంగి ముత్తయ్య, నన్నెపంగా పెద్దసైదులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' కథనానికి స్పందన

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని మంత్రి దత్తత గ్రామం ఏపూరులో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన 65 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేయలేదని గత నెలలో 2వ తారీకున నవతెలంగాణ పత్రికలో వార్తాకథనం ప్రచురితమైంది. కథనానికి స్పందనగా శనివారం ఆత్మకూర్ఎస్ రైతు వేదికలో అధికారులు 50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాల మేరకు తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ మాల్సూర్‌నాయక్ డ్రా తీసి ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో 65 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించారు. ఇందులో 50 ఇళ్లను మాత్రమే లబ్దిదారులకు ఇవ్వడం ఏంటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, న్యూడెమోక్రసీ నాయకులు కంచనపల్లి సైదులు ఆరోపించారు. అన్ని ఇళ్లను ఒకేసారి పంపిణీ చేయాలని అధికారులను నిలదీశారు. మిగతా ఇళ్ల మరమ్మతులు పూర్తికానందున వాటిని కొంత సమయం తర్వాత పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. మొత్తం దరఖాస్తులు 275 రాగా అందులో 148 మంది లబ్దిదారులను ఎంపిక చేయగా ఇందులో మొత్తం వికలాంగులు 9, మైనారిటీ 2 ,ఎస్సీ,ఎస్టీ కలిపి 21, బీసీ 19 మంది లబ్దిదారులకు డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రకుమార్, ఎస్సై వెంకట్‌రెడ్డి,సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఏపూర్ గ్రామ సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజుల పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు బోర్లు, బావుల కింద వరి పంటలు వేసి విద్యుత్ సరిగా అందగా పడుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో 33/11కే వి సబ్ స్టేషన్‌లో వోల్టేజీ సమస్యను తీర్చేందుకు రూ. 1.20కోట్లతో ఏర్పాటుచేసిన 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా తెలంగాణలో అన్ని రంగాల వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకట కృష్ణయ్య,ఏడీఈ వెంకన్న, రూరల్ ఏఈ శ్రీనివాస్‌రావు, సర్పంచులు దొంగలలక్ష్మీనారాయణ, శెట్టిసురేష్, సైదా, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఫోర్ మెన్ వీరభద్రరావు,విద్యుత్ సిబ్బంది నర్సింహారావు, కిషోర్, కిరణ్, రమణారెడ్డి,తొగర్రాయి గ్రామప్రజలు పాల్గొన్నారు.



100 డబుల్ బెడ్ రూం ఇళ్లకు శంకుస్థాపన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దోసపహాడ్ గ్రామంలోని 100 డబల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి, మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శుక్రవారం రాత్రి మంత్రి జగదీష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజల కోసమే అహర్నిశలు కష్టపడి పనిచేసే మంత్రి జగదీష్ రెడ్డికి మూడో సారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామానికి అడగగానే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నందుకు కృతజ్ఞతగా మంత్రిని భుజాల మీద ఎత్తుకొని పూలవర్షంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మెన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ గద్దల నాగరాజు, సర్పంచ్ దొంగరి సుధాకర్, ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు, సర్పంచులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, బిట్టు నాగేశ్వరావు, చెన్ను శ్రీనివాసరెడ్డి, మీసాల రమణదేవయ్య, రాయిలి లక్ష్మీ శ్రీనివాస్, నాయకులు మామిడి పరంధాములు, కొండ జానకిరాములు, మామిడి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో జోష్

- మంత్రి సమక్షంలో 82 మంది చేరిక

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అనాజీపురం గ్రామంలో 82 మంది వివిధ పార్టీల నాయకులను కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి మంత్రి జగదీశ్‌రెడ్డి ఆహ్వానించారు. సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లోకి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారిలో వెంకన్న, షేక్ రంజాన్, దేవయ్య, పర్వతం సతీష్, అక్కినేపల్లి మధు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పగడాల భిక్షం, ఆలగడప జానీ తదితరులు ఉన్నారు.

అనర్హులకు గృహలక్ష్మి పథకం

నవతెలంగాణ-మోతె

అనర్హులకు గృహలక్ష్మి పథకం వర్తింప చేసిన సంఘటన మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..నాలుగు నుండి ఆరెకరాల భూమి ఉన్న వారికి గృహలక్ష్మీ పథకం వర్తింజేశారు. కొంతమందికి ప్లాట్ ఉన్న వారికి కూడా వర్తింపజేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



రూ.50 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సందర్భంలో పాఠశాలలో కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న కరెంటు బిల్లు బకాయి రూ. 1,98,479/- గురించి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. గతంలోక ఊడా రూ.30 వేలు అందజేశారు. రూ.50వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి నరోత్తమ్‌రెడ్డి, మూల వెంకట్‌రెడ్డి, పయ్యాముల వెంకన్న, ఎండి. షకీల్‌పాషా,ఎస్‌కె. యాకుబ్‌పాషా, ఎంఈఓ శాంతయ్య పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు సంక్షేమపథకాలుఅందించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్‌అన్నారు. శనివారం అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశం నూకల లక్ష్మీ నర్సమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండంలోని అన్ని గ్రామంలో అధికార పార్టీకి చెందిన నాయకులు, ఏకపక్షంగా అధికార పార్టీ కార్యకర్తలకే గృహలక్ష్మీ పథకం, బీసీబంధు, దళితబంధు, మైనార్టీ బంధు లాంటి సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం సరికాదన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలను చూసి ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, షేక్ ఖాసీం, చందాల భిక్షం, పిన్నపురెడ్డి, వెంకటరెడ్డి, సిద్దిల వెంకటయ్య, నెట్టెం వెంకటేశ్వర్లు, మాదూరి నర్సింహాచారి పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎమ్మెల్యే నూతన క్యాంప్ కార్యాలయంలో శనివారం గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం వల్ల ఇళ్లులేని పేదలకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని బేతవోలు,నారాయణపురం, శీత్లాతండా,దూదియాతండా,జానకి నగర్ గ్రామాలలో మహిళలకు బతుకమ్మ చీరలను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య ,తహసీల్దార్ సంధ్య, సహకార సంఘం జిల్లా డైరెక్టర్ కొండాసైదయ్య, జిల్లా కోఆప్షన్‌సభ్యులు ఎస్కె జానీమియా పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు దళితుల నిరసన సెగ

నవతెలంగాణ-పాలకవీడు

పాలకీడు మండలకేంద్రంలో శనివారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి దళితుల నుండి నిరసన ఎదురైంది. మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే కాన్వాయ్‌కి అడ్డుగా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దళితబంధు లబ్దిదారుల ఎంపికలో ఎక్కువ శాతం అనర్హులకు ఇచ్చారని మండిపడ్డారు. తమ గ్రామం బత్తలపాలెంలో వ్యవసాయ భూమి ఉండిఆర్థికంగా నిలదొక్కుకున్న కుటుంబాలను దళితబంధుకు ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు. అత్యంత పేదరికంలో ఉన్న తమ కుటుంబాలకు ఇవ్వకుండా వివక్ష చూపించారని ఆరోపించారు. పోలీసులు రంగంలోకి దిగి ధర్నాను విరమింపజేయడంతో ఎమ్మెల్యే అక్కడి నుండి వెళ్లిపోయారు.



ఉద్యోగం సాధించిన వారికి సన్మానం

నవతెలంగాణ-మునగాల

పోలీస్ శాఖ పరీక్షా ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శనివారం శాఖ గ్రంథాలయంలో పలువురు నాయ కులుఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి అధ్య క్షులు సుంకర అజయ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ సాధన కోసం మునగాల శాఖ గ్రంథాలయంలో రోజుకు18 గంటలు కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు. ప్రభు త్వం దాతల సహకారంతో గ్రంథాలయంలో అందుబాటులో వుంచిన పుస్తకాలు ఎంతగానో సద్వినియోగం అయ్యాయని గుర్తు చేశారు. ప్రతి నోటి ఫికేషన్‌లో ఎనిమిది నుంచి10 మంది ఉద్యోగాలు సాధించడం గర్వించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్,మునగాల సింగిల్ విండో చైర్మెన్ కందిబండ సత్యనారాయణ,బీఆర్ఎస్ మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, నాయకులు యుగంధర్‌రెడ్డి, ఎలిపే రామయ్య, సర్పంచ్ చింతకాయల ఉపేందర్,నల్లపాటి శ్రీ నివాస్,వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, ఉపసర్పంచ్ లంజేపల్లి వెంకయ్య, సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, అనంతుల శ్రీను, పాల్గొన్నారు.



సొంతగూటికి కొణతం అప్పిరెడ్డి

- గులాబీ కండువాతో సాదర స్వాగతం పలికిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట నియోజకవర్గంలో బీజేపీకి బిగ్‌షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నేత కొణతం అప్పిరెడ్డి ఆపార్టీ వీడి శనివారం సొంతగూడైన బీఆర్ఎస్‌లో చేరారు. అప్పిరెడ్డి కోరిక మేరకు ఆయన నివాస గృహానికి వెళ్లిన మంత్రి గులాబీ కండువాతో కప్పి సాదర స్వాగతం పలికారు. ఉద్యమకాలంలో మంత్రికి అండగా ఉండి బీఆర్ఎస్‌లో కీలకంగా పనిచేసిన అప్పిరెడ్డి తిరిగి పార్టీలోకి రావడం పట్ల ఉద్యమకారులు ఆపార్టీ నేతలు అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షునిగా సత్యనారాయణరెడ్డి



నవతెలంగాణ-నేరేడుచర్ల

బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడిగా కొణతం సత్యనారాయణరెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం నియామకపత్రం అందజేశారు. ఆయన ఎన్నిక పట్ల మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబు,డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మెన్ యామిని వీరయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్య నారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు, సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేకు దళితుల గోస పట్టదా?

నవతెలంగాణ-పాలకవీడు

హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి దళితుల గోస పట్టదా అని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్ ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలో బొత్తలపాలెం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు అర్హులైన వారందరికీ దళితబంధు ఇవ్వాలని, శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వారిపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. మహిళలను చూడకుండా తమ ఇష్టం వచ్చినట్టు లాగేశారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. కనీసం నిరసన వ్యక్తం చేస్తున్న దళితులతో మాట్లాడి వారి సమస్యను ఎమ్మెల్యే వినకపోవడం దురదృష్టకరమని వాపోయారు. మండలంలోని ప్రతి గ్రామంలో దళిత బంధు పథకంలో నిబంధనలు పాటించకుండా, అధికార పార్టీ నాయకుల మెప్పు పొందిన వారికి, కార్యకర్తలకే కేటాయించారని విమర్శించారు. మండల కేంద్రంలో దళితులపై దౌర్జన్యం చేసిన పోలీసులు చర్యలను తమ పార్టీ ఖండిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దళితుల ఆందోళనను అర్థం చేసుకొని గ్రామసభల ద్వారా రాజకీయ జోక్యం లేకుండా దళితబంధు లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు.

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలోని రైతులకు ఆయిల్ ఫాం పంట సాగుపై శనివారం చేదెళ్ల క్లస్టర్ ఏఈఓ మనోజ్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతు ఆయిల్‌ఫామ్ సాగు కొరకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.4200 చొప్పున నాలుగేండ్లు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఇందులో మొదటి 4 సంవత్సరాల వరకు అంతర పంటలుగా కూరగాయలు, పెసర, మినుము, మిర్చి, పత్తి వంటి పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. డ్రిప్ కోసం ప్రభుత్వమే 80 నుండి 100% రాయితీ ఇస్తుందని తెలిపారు. ఆయిల్ ఫాం ఎకరానికి 57 మొక్కలు నాటుకోవాలని, మొక్కకు రూ. 20 రూ మాత్రమే రైతులు చెల్లించాలన్నారు. ఒక్కసారి ఆయిల్ ఫాం పంట వేసుకుంటే 25 -30 సంవత్సరాల పాటు ప్రతినెలా స్థిరమైన దిగుబడిని సాధించి అధిక లాభాలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్టారెడ్డి, పతాంజలి ఫీల్డ్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ, రైతులువెంకటరెడ్డి,నారాయణరెడ్డి, రాములు, మామిడిసైదులు,గొబ్బి లక్ష్మయ్య,సుధాకర్‌రెడ్డి, డాంగే, రైతులు పాల్గొన్నారు.

నాగారం :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకొని ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాగారం వ్యవసాయ విస్తరణ అధికారి నవిలె సాయి రాజ్ అన్నారు. మండలంలోని పసునూరు గ్రామంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి రంగు ముత్యంరాజు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పొదిల రమేశ్, రైతు సమన్వయ సమితి సభ్యులు కుంభం లింగయ్య, పోదిల వెంకన్న, మహేశ్,బిక్కి రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఫామాయిల్ పంటసాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఫామాయిల్ పంటను సాగు చేసుకుంటే మంచి దిగుబడి వస్తుందన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై ఒక్కో మొక్కను రూ. 200గాను రూ. 20కు అందజేస్తుందన్నారు. ఒకసారి పంటను సాగుచేస్తే 30 ఏండ్ల వరకు రాబడి ఉంటుందన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశాల గ్రామసర్పంచ్ ఆకుల వీరయ్య,గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మర్రి సోమిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీను,ఫామాయిల్ ఫీల్డ్ స్టాఫ్ రమేష్, రైతులు యాదగిరి,విజయగోపాల్‌రెడ్డి,యాకన్న, యాదయ్య పాల్గొన్నారు.



మార్కెట్‌యార్డు స్థల పరిశీలన

నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో శనివారం అధికారులు మార్కెట్ యార్డుకు స్థల పరిశీలన చేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్‌టి ప్రకాష్‌రావు ,ఎంపీడీవో వెంకటాచారి,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు శీలం సైదులు, మండల యూత్ అధ్యక్షులు ఎస్‌కె.పాషా, నాయకులు దారముల వెంకన్న, గోల్‌తండా సర్పంచ్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వలక్ష్యం

నవతెలంగాణ-నాగారం

ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వలక్ష్యమని గ్రామసర్పంచ్ వేల్పుల సాలయ్య అన్నారు. శనివారం నాగారం మండలపరిధిలోని పసునూరు గ్రామంలో బతుకమ్మ చీరల ను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎగురి మంజుల, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, వార్డు సభ్యులు చిత్తలూరు వెంకన్న, కుంభం వెంకన్న, పాలకుర్తి పద్మ,పొదిల లక్ష్మమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



అందరికి సంక్షేమపథకాలు అందించాలి

నవతెలంగాణ-మునగాల

సంక్షేమపథకాలు అందరికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బుర్రి శ్రీరాములు కోరారు. శనివారం నారాయణ గూడెంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ, దళితబంధు బీసీలకు, మైనార్టీలకు. లక్ష రూపాయలు.ఇచ్చే సంక్షేమ పథకాలకు లబ్దిదారులను గామ సభల ద్వారా ఎంపిక చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, జ్యోతి, సర్పంచ్ గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాఖ కార్యదర్శులు మల్లారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



వైన్‌షాప్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని వినతి

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలో ఇటీవల కొత్తగా మంజూరైన వైన్ షాపును పాఠశాల సమీపంలో ఏర్పాటుకు అనుమతి ఇవ్వద్దని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల యాజమాన్యం శనివారం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు యాజమాన్యం మాట్లాడుతూ పాఠశాల అంటేనే పవిత్రమైన దేవాలయం అలాంటి పాఠశాలకు ఆనుకొని కొత్తగా మంజూరైన వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతికి స్థానిక ఎక్సైజ్ అధికారులు అనుమతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొంది. ఒకవేళ వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతి ఇస్తే ఆ ప్రాంతం మందుబాబులమయంగా మారి విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని పేర్కొంది..ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్తగా ఏర్పాటయ్యే వైన్‌షాప్‌కు అనుమతి ఇవ్వద్దని కోరింది. ఈ విషయాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు పేర్కొంది. వినతిపత్రం అందజేసిన వారిలో పాఠశాల యాజమాన్యం ఉంది.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ ఎడ్ల స్వరూపా రాణి రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్,కంటి పరీక్షలు, చెవి,ముక్కు,గొంతు,వరిబీజం, బీజకుట్టు,గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల రోగాలపైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.. వైద్య శిబిరంలో 150మందికి షుగర్, బీపీ, టెస్టులు చేశారు. ఆపరేషన్ అవసరమున్న 40 మందిని రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,బిఆర్ఎస్ నాయకులు మోతుపల్లి ప్రవీణ్, డాక్టర్లు లోకేష్ , ప్రత్యూష, వెంకటాద్రి, నాగార్జున, సురేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ వాళ్లకే పథకాలు'

నవతెలంగాణ - భువనగిరి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహ లక్ష్మీ పథకం అర్హులైన వారికి కాకుండా బీఆర్ఎస్ పార్టీ వాళ్లకే కేటాయించి ప్రజలని మరోసారి మోసం చేయాలని చేస్తున్నారని పీసీసీ సభ్యులు తంగళ్లపల్లిరవికుమార్ అన్నారు. శనివారం స్థానికంగా కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. తొమ్మిదేండ్లలో ఎన్నడూ అభివృద్ధిపై స్పందించని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎన్నికలు రాగానే ప్రజలను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకునేందుకు కుట్రలు చేస్తున్నారని అరోపించారు. నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అరెస్టుచేసి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల తంగళ్లపల్లి శ్రీ వాణి, చిన్నం కృష్ణ నాయకులు పాల్గొన్నారు .

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఊరచెరువు, గాంధీ పార్కు అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. ఉప ఎన్నిక తర్వాత మునుగోడులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో



ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, కౌన్సిలర్లు తాడూరి శిరీషపరమేశ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, సుల్తాన్ రాజు, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, మార్కెట్ మాజీ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఢిల్లీ మాధవరెడ్డి, బొడిగె బాలకృష్ణగౌడ్, అంతటి బాలరాజు, సందగల్ల సతీశ్‌గౌడ్, పాశం సంజయ్‌బాబు, ఎంఎస్.గౌడ్, చింతల వెంకట్‌రెడ్డి, కామిశెట్టి భాస్కర్, కానుగుల వెంకటయ్య, కట్కూరి కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ హామీలు

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- బీబీనగర్

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచుతామని చేసిన ప్రభుత్వ హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లేశ్ విమర్శించారు. పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం పదవ రోజుకు చేరుకుంది. సందర్భంగా కార్మికులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. శిబిరాన్ని జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం సందర్శించి మాట్లాడుతూ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని అన్నారు. ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, నాయకులు వెంకటేష్, కార్మికులు చెరుకు వసంత, మేకల వరమ్మ, నాగమణి, భాగ్యమ్మ



,లక్ష్మయ్య, శివలక్ష్మి, శ్యామల, సోగ్గాడు వెంకటేష్, వంగూరి అంజమ్మ, బాలమ్మ ,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఆశావర్కర్ల దీక్షలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్లు చేపట్టిన రిలేనిరాహార దీక్ష శనివారం కొనసాగింది. ఈ దీక్షలను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ఆశా వర్కర్లు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు వెంకటమ్మ, లలిత ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. బ్రేక్ ఫాస్ట్ వాడే వస్తువులను ,కూరగాయలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె పిల్లలకు అల్పాహారంలో ఎలాంటి అవకతవకులు లేకుండా చూడాలన్నారు. శుభ్రమైన ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.



రేషన్ షాప్ మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలోని అల్లందేవి చెరువు గ్రామానికి నూతనంగా రేషన్ షాప్‌ను మంజూరు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ సుర్వి యాదయ్య శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ అల్లందేవి చెరువు,నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామ ప్రజలు రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు మూడు కిలోమీటర్లు ఉన్న సర్వేలు గ్రామానికి వెళ్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వివిధ గ్రామాల సర్పంచులు జైపాల్ రెడ్డి,మైల యాదవ రెడ్డి, కాత్రాతు శ్రీను, వగ్గు గణేష్,సతీష్ కుమార్, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాలేజీలకు దసరా సెలవులు

నవతెలంగాణ - భువనగిరి

హైదరాబాద్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలకు ఈనెల 19 నుంచి దసరా సెలవులుంటాయని ప్రభుత్వం ప్రకటించింది. జూనియర్ కాలేజీలకు ఈ నెల 19 నుంచి 25 వరకు ఏడు రోజులపాటు దసరా సెలవులుంటాయని స్పష్టం చేశారు. ఈనెల 26న జూనియర్ కాలేజీల్లో తరగతులు పున: ప్రారంభమవుతాయని వివరించారు. రాష్ట్రంలోని పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనెల 13 నుంచి 25 వరకు 13 రోజుల పాటు ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ బడులకు సెలవులుంటాయని పేర్కొంది.

ఎంపికైన పోలీసులకు సన్మానం

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎంపికైన 13 మంది అభ్యర్థులను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో అధ్యక్షుల వారు మాట్లాడుతూ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు జిల్ల కేంద్ర గ్రంథాలయం భువనగిరి లో చదువుకొని ఉద్యోగాలు సాధించడం అభినందనీయన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏం. సుధీర్ జైవిజే ఫౌండేషన్ అధ్యక్షులు జడల యశీల్ గౌడ్ . జిట్ట భాస్కర్ రెడ్డి . సన్మాన గ్రహీతలు . గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు శివకృష్ణ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

ఇంద్రియాల గ్రామంలో నిస్సహాయ స్థితిలో ఉన్న మంగళి గోపాల్ అధ్యాపకులు కమ్మరి అంజయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని శనివారం ఫౌండేషన్ ఛైర్మన్ పాలెం శివకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో వారికి నిత్యావసర వస్తువులు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చింతల రామకృష్ణ శనిగారం జగదీశ్వర్ సైదుగాని స్వామి బర్రి రమేష్ గౌడ్ సుర్వి బాల్ రాజ్ ,చింతల ఉపేందర్ , రసూల్ ,పట్నం రాజశేఖర్ ,జింక శివ ,,మొగిలి పాక మహేష్ బోయిని లింగం ,తదితరులు పాల్గొన్నారు.

9నచలో హైదరాబాద్ కార్యక్రమం

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లేపల్లి స్వామి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

వికలాంగులందరికీ ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలని ఈ నెల9న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్న ను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లేపల్లి స్వామి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అనాజిపురం గ్రామంలో మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న 39 సమస్యపై వికలాంగుల డెకరేషన్ ప్రకటించామని, డిక్లరేషన్‌లో ఉన్నటువంటి అంశాలను రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని డిమాండ్ చేశారు.మహాధర్నాకు అన్ని రాజకీయ పార్టీల నాయకులను



ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తోటకూర లత, మైలారం కిష్టయ్య, గునుగుంట్ల హరికృష్ణ, మైలారం రాఘవేందర్, మావురం నరసింహ, ప్రసాద్, కిరణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో శనివారం రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, 05 లక్షల రూపాయలతో బిసి (ముదిరాజ్) కమ్యూనిటీ హాల్, 12 లక్షలా 50 వేలతో బిసి (కురుమ) కమిటీ హాల్ నిర్మాణాలకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడుతూ గ్రామాలలో నీరు ఆధారిత పంటలు విస్తీర్ణం పెరగడానికి కేసీఆర్ నిర్ణయాలు కారణమన్నారు. ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం నీళ్లు, కాలువల అభివృద్ధితో గ్రామాలు పచ్చని పారుతో కళకళలాడుతున్నాయన్నారు. జిన్నా మాధవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి ఎంతో కష్టపడి మన గ్రామాలను అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ తో కొట్లాడి నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తుందన్నారు. ఈసారి మూడోసారి ఎమ్మెల్యేగా



గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరికొండ సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ జిన్నా మాధవ రెడ్డి, మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, జడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య, పీఏసీఎస్ ఛైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆతుకూరి ఐలయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ -భువనగిరిరూరల్

పట్టణంలోని శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్‌లు ఫౌండర్ దరిపల్లి అనంతరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగంలో మెడికల్ విభాగంలో , డిఫెన్స్ విభాగంలో అన్నిట్లో మా విద్యార్థులు ముందున్నారని, విద్యార్థుల అభివృద్ధి మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలతో ఆహుతులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కొలను శ్రావణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మహేందర్ , శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ యాకుబ్, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల అధ్యాపకులు నరేందర్ రెడ్డి, వీరయ్య, రాజు, బిక్షపతి, ప్రియాంక,ఉషారాణి, రామకృష్ణ, హారిక, దీపిక, మాధవి, మొయిన్, పరుశురాములు, తాడూరు మల్లేశం, స్రవంతి వాత్సల్య డిఫెన్స్ అకాడమీ నగేష్ పాల్గొన్నారు.

అమ్మనబోలు మండలాన్ని యాదాద్రిజిల్లాలో కలపాలని వినతి



నవతెలంగాణ -రామన్నపేట

కొత్తగా ఏర్పాటు చేసే అమ్మనబోలు మండలాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలో కలపాలని కుంకుడుపాముల గ్రామానికి చెందిన యువకులు శనివారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ మండలంలోని కుంకుడుపాముల, అమ్మనబోలు, సూరారం, తుర్కపల్లి, పల్లెపహాడ్, ఉప్పులంచ, రామాంజపురం, బెండలపహాడ్ గ్రామాలను కలుపుతూ అమ్మనబోలు మండలం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగానే ఉంది. నూతన మండలాన్ని నల్గొండ జిల్లా నుండి తీసివేసి యాదాద్రి భువనగిరి జిల్లాలో కలిపే విధంగా ప్రతిపాదనలు పంపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు బొక్క జగన్మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులు, భోగ లవ, గడ్డం శ్రీకాంత్, పులిగిల్ల నరేష్ , మిట్టగడుపుల యోగేష్, గడ్డం రాములు, చిల్లర గణేష్, వలిగొండ పరుశు రాములు, పులిగిల్ల మచ్చగిరి, మిర్యాల ప్రవీణ పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి కార్మికుల నిరసన

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పది రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి బోడభాగ్య జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దసరా నుండి అల్పాహారం అనేక ప్రకటనలు చేస్తూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ విద్యార్థులకు వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికుల



గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ తో పాటు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అంజమ్మ వెంకటమ్మ సరోజ, కమలమ్మ, లలిత, అనసూయ, లక్ష్మి ,రమాదేవి ,కనకమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెయిన్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శనివారం కాంగ్రెస్ డోర్ టూ డోర్ క్యాంపెయిన్, యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ జ్యోతిష్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆలేరు ఇన్‌చార్జి పుట్ట .గిరీష్ కుమార్ గౌడ్,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో జుకంటి, సంపత్,, కలకుంట్ల లోకేష్, బిసా కిరణ్ గౌడ్, బలవంతుల. అశోక్, కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'అల్పాహారంతో కార్మికులపై తీవ్ర పనిభారం'

నవతెలంగాణ -భువనగిరిరూరల్

అల్పాహారంతో మధ్యాహ్న భోజన కార్మికులపై తీవ్ర పనిభారం పెరుగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ఆరోపించారు. శనివారం కలెక్టరేట్ ఎదుట 18వ రోజు సమ్మెలో భాగంగా మధ్యాహ్నభోజన కార్మికులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట కార్మికులకు పూర్తి బిల్లులు, పెంచిన జీతం వచ్చేవరకు సమ్మె యథావిధిగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, నాయకులు మణెమ్మ, లక్ష్మీ, సంధ్యా, నిర్మల, పద్మ, మమత, శ్యామ్, వాణి, సప్న, అనురాధ, అండాలు కృష్ణవేణి, రాజమ్మ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ- వలిగొండ రూరల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరలను శనివారం మండల పరిధిలోని నెమలికాల్వ,కెర్చిపల్లి,రెడ్లరేపాక,కంచనపల్లి, అక్కంపల్లి గ్రామాల్లో ఆయాగ్రామాల సర్పంచ్‌లు మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆడబిడ్డల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందని,గత కొన్ని సంవత్సరాలుగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ



వలిగొండరూరల్

గ్రామాల సర్పంచ్ లు వంగాల బిక్షపతి,మద్దెల మంజుల,కోమిరెల్లి రమా బాలకృష్ణ రెడ్డి, గుడిసె రాజేశ్వరి నరసింహ, ఎంపీటీసీ నోముల మల్లేష్, వార్డ్ సభ్యులు, కో ఆప్షన్ నెంబర్స్ దేశి రెడ్డి వీరారెడ్డి, కనకబోయిన నరసింహ, వి బి కే సరళ, రాణి తదితరులు పాల్గొన్నారు

ఆలేరు టౌన్: పురపాలక సంఘంలో శనివారం మూడో వార్డులో కౌన్సిలర్ బేతి రాములు ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం 50 కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, రాజేష్ , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతీ ,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తూర్పు గూడెం సర్పంచ్ వంగాల. శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో బాతుకమ్మ చీరలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , సెక్రెటరీ ఇంద్ర , గ్రామ శాఖ అధ్యక్షుడు తమ్మలి .ఆశయ్య , బీసీ సెల్ అధ్యక్షుడు, బండి. నరేందర్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రయినేజీకి శంకుస్థాపన

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శనివారం భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ 15 ఆర్థిక సంఘం నిధులు ఐదు లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, గ్రామ సర్పంచ్ ఏల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు, వార్డ్ మెంబర్లు బత్తిని నరేష్, జిట్టా అనిత అశోక్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

రజకభవనానికి స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

జిల్లా కేంద్రంలో రజకుల సౌకర్యార్థం రజక భవనం కోసం 500 గజాల స్థలం ఇవ్వాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి రజక కుల పెద్దలు అందరు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు నీలం రమేష్ చల్లగురుగుల రఘుబాబు కొంచెం బాలు రత్నపురం పద్మ ముదిగొండ మహేష్ కొంచెం రామకృష్ణ ఎలిమినేటి దశరథ రత్నపురం శ్రీశైలం ,నాయిని శ్రీనివాస్, కొంచెం రాజు, తునికి సన్నీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా స్వాతి

నవతెలంగాణ - భువనగిరి

కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగానికి అధ్యక్షురాలిగా కాలియా స్వాతిని శనివారం నియమిస్తూ శనివారం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు నియామకం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలుగా నియామకమైన స్వాతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రజా వ్యతిరేక విధానాల పైన మహిళా హక్కుల కోసం పనిచేస్తామన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి , టీపీసీసీప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలి

నవతెలంగాణ -రాజపేట

అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద రాస్తారోకో,ధర్నా నిర్వహించారు. మొదలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ గా బయలుదేరి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, రాజపేట ఎంపిటిసి దాచేపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా చేయాలని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 424వ రోజుకు చేరుకుంది.. ఈ దీక్షకి గుర్రం సిద్ధిరాములు, చల్లూరి చిన్నపోశయ్య , చేర్యాలబాలయ్య, కలకుంట్ల కొమురయ్య బల్లనరహరి, సామలభాస్కర్, మారబోయిన సోమయ్య, కటకం నాగేష్, పీర్లపల్లిస్వామి, ఎలగందులశ్రీనివాస్, వడ్లకొండ నారాయణ , లెల్లెపాటి పాపిరెడ్డి, పాము సతయ్య ప్రభాకర్ ,లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశేలం, మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ,ఎంపిటిసి బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, పల్లె ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరసన

- కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్

నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటాలు నిర్వహించాలని, చాలీచాలని వేతనాలతో తాత ముత్తాతల కాలం నుండి పనిచేస్తున్న వేతనాలు పెంచే పరిస్థితి లేదన్నారు. కార్మికులను పర్మినెంట్ చేసే పరిస్థితి లేదన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, జీవో నెంబర్ ప్రకారం వేతనాలు పెంచాలని, అనేక సమస్యలతో కొట్టుమిట్టులాడుతున్న మున్సిపల్ కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. భవిష్యత్తులో ఉద్యమం బాట తప్పదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు నల్లగంటి లింగస్వామి, కత్తుల సైదులు, నరసింహ, నాగేష్ చంద్రమ్మ, కళ్ళమ్మ, జంగమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఫ్లాగ్ మార్చ్

మిర్యాలగూడ: మిర్యాలగూడలో శాంతి భద్రతల పరిరక్షణకు శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.



పరిరక్షణకు ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో కమాండర్ టీపీ భాషెల్ మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి తన సిబ్బందితో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలోని పలు వార్డులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటగిరి, మాట్లాడుతూ..ప్రజలకు భద్రతా భరోసా కల్పించడానికి పలు వీధుల గుండా రూట్ మార్చ్ శాంతి పద్ధతులను కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాఘవేందర్, నరసింహారావు, సత్యనారాయణ ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణ స్వర్ణయుగం



- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

2014 కు ముందు అచేతనంగా మారిన కుల సంఘాలు, వ్యాపార వృత్తులకు జీవం పోసింది సీఎం కేసీఆర్ అని, ఆయన పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు.శనివారం పట్టణంలో బత్రాజు సంఘ కమ్యూనిటీహాల్ , మేదరి సంఘం, రజక సంఘ కమ్యూనిటీ హాల్ , మొబైల్ షాప్స్ అసోసియేషన్ భవన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.అన్ని కులాలకు మతాలకు సమన్యాయం కల్పిస్తున్న కేసీఆర్, ఆయా కులాల, వృత్తుల వారి ఆత్మగౌరవం పెంచేందుకు సంక్షేమ భవనాలు కమ్యూనిటి హాల్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.కుల వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగానే వృత్తిదారులకు రూ. లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడక ముందు కరువు కాటకాలు దరిద్ర్యాయాలకు అలమటించిన జిల్లా కెసిఆర్ పాలనలో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణంగా అవతరించిందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో సూర్యాపేటలో ప్రజల ను వేదిస్తున్న అనేక సమస్యలను పరిష్కరించుకోగలిగామన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బాగుంటేనే, అదొక మంచి సమాజం అవుతుంది అని నమ్మే కేసీఆర్ కుల వృత్తి సంఘాలకు సంక్షేమ భవనాలను నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ స్వర్ణయుగం వస్తుందన్నారు. చైతన్యవంతమైన సూర్యాపేట ప్రజలు అని రంగాల్లో ఐక్యంగా ముందుకు వెళుతున్న శుభ సందర్భంగా వారి చైతన్యాన్ని మరింత ప్రోత్సహించేందుకు వర్గాల వారిగా ఆయా కార్యక్రమాలను మంచి వాతావరణంలో నిర్వహించుకోవడానికి గాను సంక్షేమ భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు. సబ్బండ వర్గాల కు రాజకీయంగానూ పదవులిచ్చి సముచిత గౌరవం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు.అందరి బాగు కోరే కేసీఆర్‌ను మరో మారు ఆశీర్వదించి జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజలకు మంచి సేవాలందించాలి

- లోక్ అదాలత్‌లో పనిచేసిన పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేత
- కోర్టుఉన్నత స్థాయి కమిటీ సమావేశం నిర్వహణ
- జిల్లా కోర్టు జడ్జి రాజగోపాల్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



పోలీసులు విధి నిర్వహణలో మంచి సేవలందించి అందరి ప్రసంశలను అందుకోవాలని జిల్లా కోర్టు జడ్జి రాజగోపాల్ అన్నారు.శనివారం జిల్లా కోర్టులో కోర్టు కమిటీ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జిల్లా కోర్టు జడ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ద ర్యాప్తు విధానం, కోర్టుల సమన్వయం, కోర్టులో శిక్షల అమలు, జైల్స్ నిర్వహణ, కోర్టు భవనాలకు సంబంధించిన సమస్యలు, కోర్టు సమన్వయం, లోక్ అదాలత్‌ల నిర్వహణ మొదలగు అంశాల గురించి సమీక్షించారు.సమావేశంలో భాగంగా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ కోర్టు నందు ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారు. అలాగే సంబంధించిన బడ్జెట్ కేటాయించి పనులను పూర్తి చేస్తామని తెలిపారు.లోక్ ఆదాలత్ కార్యక్రమంలో బాగా పనిచేసిన పోలీస్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.సెప్టెంబర్ నెల నందు జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నందు జిల్లా పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రణాళిక ప్రకారం కేసులను విభజిం చుకుని 18 వేలకు పైగా కేసులను కోర్టు నందు పరిష్కరించామన్నారు. లోక్ ఆదాలత్ కార్యక్రమంలో పెద్ద మొత్తంలో కేసులను పరిష్కరించడానికి ఒక ప్రణాళిక ప్రకారం ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది బాగా పనిచేసిందన్నారు. ఎక్కువ కేసులను పరిష్కరించగలిగామని జిల్లా జడ్జి, జిల్లా ఎస్పీ, ప్రి.జూ. సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, , కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.ప్రశంసాపత్రాలు అందుకోవడం అనేది విధులలో ఉన్నతంగా, ఇంకా బాగా పనిచేయాలని ఎప్పటికప్పుడు గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సురేష్, అడిషనల్ జూనియర్ సివిల్ ప్రశాంతి, ఎక్సైజ్ సూపరిటెంట్ కే.ఆనిత, జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్, డీఎఫ్ఓ సతీష్ కుమార్, జైల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాడిపోతున్న పత్తిచేలు

- పత్తి రైతులు దిగాలు

నవతెలంగాణ -ఆలేరు టౌన్



వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పత్తి చేలు వాడుబట్టి గూడ రాలిపోతుంది. దీంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మండలంలోని కొలనుపాక, భైరాం నగరము, రాజానగరం , రాఘవాపురం, పటేల్ గూడెం, ఇక్కుర్తి, షారాజుపేట, టంగుటూరు, తూర్పు గూడెం, మదనపల్లి ,సాయి గూడెం,తో పాటు యాదగిరిగుట్ట మండలం కాచారం , ధర్మారెడ్డి గూడెం,మోట కొండూరు మండలం అమనబోలు, చాకంపల్లి, పెద్దబాయి, గోధుమ కుంట గ్రామాల పరిధిలో పత్తిచేలు ఎండుముఖం పడుతున్నాయి. ఆలేరు మండలంలో దాదాపు 5వేల వరకు పత్తి పంట సాగు చేశారు. నీటి సౌకర్యం ఉన్న రైతులు పైప్ లైన్ వేసి పత్తి చేలన్ కాపాడుకుంటున్నారు. ఆలేరు పురపాలక సంఘం బహదూర్ పేటలో దాదాపు 80 ఎకరాల వరకు సకాలంలో వర్షాలు కురవక పోవడంతో చేలు వాడిపోతున్నాయి. చేలు విత్తి దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికీ , నేలా రోజుల క్రితం మాత్రం అడపాదడపాలు వర్షాలు, పడడంతో, అప్పుడు మెరుగ్గానే ఉన్నవి. నెల రోజుల నుండి వర్షాలు కురవకపోవడంతో పూత గూడ వేసిన పత్తి చేలు వాతావరణం సమతుల్యంగా ఉండకపోవడంతో గూడ, పూత రాలిపోతుంది . విత్తనాలు విత్తనాటి నుండి దాదాపు రెండు నెలల వ్యవధిలో ఒక ఎకరానికి రైతు కుటుంబ సభ్యులు చేసిన కష్టం కాకుండా, అన్ని రకాల పెరిగిన ఖర్చుల కారణంగా, దున్ను కానికి, విత్తనాలు వితడానికి , మసాలాలు, పురుగు మందుల పిచికారి, దాదాపు 20 నుండి 25వేల రూపాయల వరకు రైతుకు ఖర్చు వచ్చింది.ఆలేరు వ్యవసాయ శాఖ పరిధిలో ఆలేరు ,ఆత్మకూరు , గుండాల ,అడ్డగూడూరు, మోత్కూరు మండలాలలో 35వేల ఎకరాలు పత్తి పంట సాగు విస్తీర్ణం జరిగినట్లు ఏడీఏ వెంకటేశ్వరరావు తెలిపారు. వాతావరణమంతా అనుకూలంగా ఉంటే దసరా, దీపావళి పండుగల వరకే మొదటి ఖాతా పత్తి, రైతు చేతికి రావాల్సి ఉంది. వాతావరణ పరిస్థితి మాత్రం అనుకూలంగా లేక, ప్రతికూలంగా మారింది రైతుకు. ఈ నెలరోజుల లోపు వాతావరణం అనుకూలంగా మారి వర్షాలు సకాలంలో కురిస్తేనే రైతుకు అన్ని విధాలుగా అనుకూలంగా మారే పరిస్థితి ఉంది.

సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పత్తి పంట ఎండుతూ గూడ రాలిపోతుంది

రైతు సంఘీ మైసయ్య, బహదూర్ పేట

నేను 5 ఎకరాల పత్తి సాగు చేశాను. ఇప్పటివరకు లక్ష రూపాయలు ఖర్చు పెట్టాను. వైపు కూడా రాలిపోతుంది మరోవైపు వర్షాలు కురవక, చేనంతా ఎండిపోయే ఉండిపోయే పరిస్థితి కనబడుతుంది. వర్షాలు సకాలంలో కురిస్తేనే నష్టం వాటిల్లకుండా బయటపడతాను.



నిధులు కేటాయించామని చెప్పడం గొప్పలే

- ఎక్కడ కానరాని అభివృద్ధి
- పెద్ద బండ శ్మశాన వాటికను పరిశీలించిన సీపీఐ(ఎం) బృందం


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని సుమారు పది వార్డులకు ఉపయోగంగా ఉన్న పెద్ద బండ స్మశాన వాటిక అభివృద్ధికి మూడు కోట్లు కేటాయించి పనులు పురోగతిలో ఉన్నాయని గొప్పలు చెప్పడం తప్ప ఎలాంటి పనులు జరగ లేదని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎండీ.సలీం ఆరోపించారు. శనివారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద బండ స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పెద్ద బండ స్మశాన వాటిక అభివృద్ధి కోసం మూడు కోట్లతో పనులు నడుస్తున్నాయని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఎక్కడ ఏ పని జరగడం లేదని కంపచెట్లు, మురికిగుంటలు దర్శనమిస్తున్నాయని తెలిపారు. గతంలో తాను కౌన్సిలర్‌గా ఉన్న సందర్భంలో 22 లక్షలు మున్సిపాలిటీ ద్వారా మంజూరు చేయించినా వర్క్ ఆర్డర్ రాకుండా అవి ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయిందన్నారు. పట్టణంలో ప్రధాన రహదారులు అప్పులు తెచ్చి అభివృద్ధి చేశారు తప్ప పట్టణంలో వార్డుల అభివృద్ధి విస్మరించడం అన్యాయమన్నారు. పట్టణంలో అనేకచోట్ల హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల స్మశాన వాటికలు అభివృద్ధికి నోచుకోక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పెద్ద బండ శాఖ కార్యదర్శి పాక లింగయ్య, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, సలివొజు సైదాచారి ,పెద్ద బండ శాఖ సభ్యులు మన్నె శంకర్, కోట సైదులు, తెలకలపల్లి శ్రీను, కృష్ణయ్య, పాక మల్లయ్య, రాధాకృష్ణ, పెరిక పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాలువకు నీటివిడుదల

- జిల్లాలో సాగుచేసిన లక్షన్నర ఎకరాలకు సాగునీళ్లు
- 5000 క్యూసెక్కులు విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ ఎడమ కాలువకు శనివారం సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ నీటిని విడుదల చేశారు. ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో బోర్లు, బావుల కింద నీటివసతి ఉన్న ప్రాంతాలలోని రైతులంతా వరినాట్లు వేశారు. అయితే, వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో ఆ పంటలను కాపాడుకునేందుకు ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని రైతులు కొన్ని రోజులుగా విజ్ఞప్తి చేశారు. రైతుల డిమాండ్ మేరకు ప్రభుత్వం నీటిని విడుదల చేసేందుకు అంగీకారం తెలిపింది. ప్రస్తుతం 1000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తూ క్రమేణ రోజుకు 5000 ల క్యూసెక్కుల చొప్పున ఒక తడికి నీటిని 10 రోజులు విడుదల చేయనున్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి మరో 10 రోజుల తర్వాత మరో తడికి నీటిని విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయం గరిష్ట స్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.5050టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 525.10అడుగుల (158.7393టీఎంసీలు) నీరు ఉంది.

లక్షన్నర ఎకరాలే సాగు

ఎడమ కాలువ ఉమ్మడి నల్లగొండ కింద 3.26 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా ప్రతికూల పరిస్థితుల్లో కేవలం లక్షన్నర ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. రైతులు బోర్లు లోతుగా వేయించడం, బావులలో పూడికలు తీసి చేలను ఇప్పటి వరకు కాపాడుకుంటూ వచ్చారు. ప్రస్తుతం చేలకు నీటి అవసరం పెరిగింది. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయి. బావులు, బోర్లలో నీరు తగ్గింది. కాల్వకు నీటిని విడుదల చేయడం ద్వారా పొలాలకు సరిపోను నీరు చేరడంతోపాటు భూగర్భ జలాలు కొంతమేరకు పెరిగే అవకాశం ఉంది. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలోని నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సరైన వర్షాలు కురవకపోవడం వల్ల, వేసిన వరిచేను దెబ్బతినే ప్రమాదం ఉంది. ఆ ప్రాంతాల రైతాంగం, విజ్ఞప్తులు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి నీటి విడుదల చేశారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం 6.16లక్షల ఎకరాలలో సాగు భూమి ఉండగా అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3.26 లక్షల ఎకరాలు సాగు కావాలసి ఉండగా ఈసారి వర్షాలు లేక సాగర్ జలాశయం నిండక లక్షన్నర ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. 20 రోజులపాటు సాగు, తాగు నీళ్లు అందించనున్నారు. వానలు లేక, సాగర్ రిజర్వాయర్‌లో ఆశించిన మేరకు నీటి నిల్వలు లేని కారణంగా, సాగునీటిని ఒడుపుగా, పొదుపుగా వాడుకొని వరి పంటను కాపాడుకోవాలని అధికారులు రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మున్సిపల్ చైర్మెన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్లు జువ్వాజీ వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ బిన్నీ, కో ఆప్షన్ మెంబర్ బషీర్, మార్కెట్ డైరెక్టర్ రాజేష్‌నాయక్, సర్పంచ్ సలహాదారులు పాల్తి శంకర్‌నాయక్, ఎస్సీ నాగేశ్వరరావు, ఈఈ మల్లికార్జున్, డీఈ శ్రీనివాస్, ఏఈ కృష్ణయ్య, ఎనెస్పీ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం నూతన భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ -భువనగిరి

పట్టణకేంద్రంలో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘ భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ఎల్ఐసీ మన ప్రభుత్వాలకు ఏ రకంగా ఉపయోగపడుతుంది. సమాజంలో ప్రస్తుతం ఎల్ఐసి ఏజెంట్ల యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరిస్తూ రేపు రాబోయే రోజుల్లో ఇంకా భవనానికి సరిపోయే నిధులను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నేళ్లుగానో లియాఫీ సంఘ భవన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న మాకు ఎమ్మెల్యే గారు 500 గజాల స్థలం ఇవ్వడమే కాకుండా ఏడున్నర లక్షల నిధులు కూడా మంజూరు చేసినందుకు లియాఫీ బ్రాంచ్, డివిజన్ నాయకులు ఏజెంట్ మిత్రులంతా హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్స్ ఏవి కిరణ్ కుమార్, జిట్ట వేణు, వెంకట్ నాయక్, పూదరి సతీష్, ఇట్టబోయిన గోపాల్, తాడం రాజశేఖర్, ఏజెంట్ల సమాఖ్య అధ్యక్షులు కరకాల సుదర్శన్, కార్యదర్శి గుగులోతు వెంకన్న, కోశాధికారి గజవెల్లి ప్రవీణ్ కుమార్, డివిజన్ నాయకులు గద్దె నరసింహ, ఏదునూరు మల్లేశం, వెంకట్ గౌడ్, అన్నం వీరారెడ్డి పాల్గొన్నారు.

వైకుంఠ ధామాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజారోగ్య శాఖ నిధులు రూ.1 కోటి వ్యయంతో (వార్డ్ -7) పట్టణంలోని బాపూజీనగర్‌లో నూతనంగా నిర్మించిన వైకుంఠధామాన్ని శనివారం శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి, ఉదయ్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సందేషి ఆంజనేయరాజు, బీఆర్ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, ఐల వెంకన్న, భీష్మ నాయక్, గొంగిడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాదీ ఖానా భవన నిర్మాణం కోసం స్థలం పరిశీలన

మిర్యాలగూడ పట్టణంలో గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ముస్లిం మైనారిటీల కోసం షాది ఖానా స్థలాన్ని ఎమ్మెల్యే భాస్కర్‌రావు శనివారం పరిశీలించారు. విశాలమైన షాదిఖాన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని సేకరించినట్లు తెలిపారు. ఆయన వెంట అశోక్, కౌన్సిలర్లు ఇలియాస్ ఖాన్, సలీం, మాజీ కౌన్సిలర్ మాజీద్ భాయ్, మసీద్ అధ్యక్షులు హఫీజ్ భాషా, సామాజిక కార్యకర్త మహమ్మద్ రియాజ్, ఇమ్రాన్, షోయబ్ తదితరులు ఉన్నారు.

ఇంటి అక్రమ నిర్మాణం నిలుపుదల చేయాలని వినతి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని తుక్కాపురం గ్రామంలో పాత గ్రామపంచాయతీ ఎదురుగా బొడ్రాయి స్థలం వద్ద అక్రమంగా ఇంటి నిర్మాణం, ప్రహరీ గోడ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ శనివారం తుక్కాపూర్ గ్రామానికి చెందిన కంఠం నరేష్ ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి సంబంధించి బొడ్రాయి వద్ద ప్రజల అవసరాల దృష్ట్యా స్థలం ఉందని ఆ స్థలాన్ని పక్కనే ఉన్న వ్యక్తి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.



కల్లుగీత కార్మిక సంఘం 66వ వార్శికోత్సవాలు జయప్రదం చేయండి

- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాదరూరల్

కల్లుగీత కార్మిక సంఘం 66వ వార్శికోత్సవాలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపు నిచ్చారు.శనివారం పట్టణలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జిల్లా అధ్యక్షులు ఏలుగూరి గోవిందు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ నెల19న గ్రామాలలో జండా ఆవిష్కరణలు, 21 నుండి 31 వరకు జిల్లా కేంద్రాలలో ఉత్సవాలు జరపాలని కల్లుగీత కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ 1957 అక్టోబర్ 19,20 తేదీలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నేటి తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో జరిగిందన్నారు.నేటికి 66 ఏండ్లు అయిన సందర్భంగా 2023 అక్టోబర్ 19 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా వార్షికోత్సవాలు ఘనంగా జరపాలన్నారు.20వ తేదీన సుందరయ్య కళానిలయం హైదరాబాద్‌లో 21 నుండి 31వరకు అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు.గీత కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాజకీయ రంగాలలో అభివృద్ధిని సాధించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బుగాని భిక్షం, గుణగంటి కృష్ణ, కొండఅన్నపూర్ణ ,బోడపట్ల జయమ్మ, బట్టిపల్లి నాగ మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి తండ రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నోముల వెంకన్న, కుకడపు రామకృష్ణ, మట్టపల్లి సిద్దయ్య ,కారింగుల సైదమ్మ, మామిడి భద్రమ్మ, దోనేటి పిచ్చయ్య, ఆకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వట్టె జానయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



బీఎస్పీ అభ్యర్థి, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఫోక్‌సాంగ్స్ సింగర్ గంగ పిలుపునిచ్చారు.శనివారం స్థానిక గాంధీ నగర్‌లో 13 వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్‌ను ఆమె మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం మాట్లాడారు.జానయ్య కుటుంబంపై అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వతీరును ఆమె ఎండగట్టారు.జరగబోయే ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుండి అన్న వట్టె జానయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

దేవరకొండకు సీనియర్ సివిల్ కోర్టు మంజూరు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండలో ఉన్న జూనియర్ సివిల్ కోర్టుకు అదనంగా, ప్రభుత్వం సీనియర్ సివిల్ కోర్టు మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయశాఖ నుండి జీవో నెంబర్ 60 ను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 57 నూతన కోర్టులు ఏర్పాటు చేయడంతో దేవరకొండలో ప్రస్తుతం ఉన్న కోర్టుకు అదనంగా సీనియర్ సివిల్ కోర్టును మంజూరు చేయడం పట్ల బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు. అదనంగా కోర్టును మంజూరు చేయడంతో నియోజకవర్గంలోని దిండి, చందంపేట, నేరేడు గుమ్మ, మారుమూల గ్రామాలకు దూర భారం తగ్గనుంది. ప్రజలకు, కక్షదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నూతన కోర్టు ఏర్పాట్లు సహకరించిన జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ల సహకారం మరువలేనిదని వారికి కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేష్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు నెమ్మికంటి గౌరీ శంకర్, రమా శంకర్, గాజుల ఆంజనేయులు, వివి రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, లోహిత్‌రెడ్డి, ముస్తాక్, షౌకత్ అలీ, వనం జగదీశ్వర్, మాడెం రాములు, కొర్ర రామ్సింగ్ నాయక్, శ్రీకాంత్, మాతంగి సురేష్, తదితరులు ఉన్నారు.

బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని పరిశీలించిన అదనపు జేసీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం కేసీఆర్ విద్యార్థులకు ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అదనపు కలెక్టర్ చెక్క ప్రియాంక,డీఈఓ అశోక్‌కుమార్ పరిశీలించారు.విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్ చేసే డైనింగ్‌హాల్‌లో మంచినీటిని, పరిసరాలను పరిశీలించారు విద్యార్థులు భోజనం చేసే ప్లేట్లు పరిశుభ్రంగా ఉండాలని, శుభ్రమైన మంచినీళ్లు విద్యార్థులకు అందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జయవాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,మాతంగి ప్రభాకర్,వెంకటేశ్వర్లు, ప్రసాద్, విజయలక్ష్మి,హస్మ హబ్లీన్, శేషగిరి ,దీనారాణి, అన్వేష్, అశోక్, రవీందర్‌రెడ్డి దదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం మండలంలోని అల్వాల చెరువులో 1లక్షా20వేల పిల్లలను ఆయన వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయటంతో పాటు కులవృత్తులను ప్రోత్సహించాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు.ఇందులో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు చేప పిల్లలను ఏటా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఫిషరింగ్ ఏడీ వెంకయ్య, ఎఫ్‌డీఓ సల్మాన్‌రాజ్, జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మెన్ జవాజీ వెంకటేశ్వర్లు, మండలపార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, ఏబీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కేతవత్ బిక్ష్యా నాయక్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెలుగు రవి, మండలపార్టీ ప్రధానకార్యదర్శి తిరుమల్, మండలపార్టీ ఉపాధ్యక్షులు జానకిరాములు, మార్కెట్ డైరెక్టర్లు మరియమ్మ రవి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి అభ్యర్థుల ఎంపికపై ఢిల్లీలో కసరత్తు

- 8 న స్క్రీనింగ్ కమిటీ భేటీ
- 9న సీడబ్ల్యూసీ,10న ఎన్నికల కమిటీ సమావేశాలు
- టికెట్ తనదేనన్న ధీమాలో దామోదర్‌రెడ్డి
- పట్టువీడని పటేల్ రమేశ్‌రెడ్డి
- ఉత్కంఠగా ఎదురు చూస్తున్న కార్యకర్తలు

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్‌లో అభ్యర్థుల వడపోత అనంతరం తుదిఎంపికకు ఢిల్లీలో తీవ్ర స్థాయిలో కసరత్తులు షురూ అయ్యాయి.ప్రధానంగా రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ అందరి అభిప్రాయాలను మోసుకొని ఏఐసీసీ చెంతకు జాబితాను తీసుకెళ్లింది.అనంతరం రాహుల్‌గాంధీ జాబితా ఫైనల్ చేసిన తర్వాత అప్పుడు అధికారిక ప్రకటన జరిగే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే రెండుసార్లు గత నెల 22, 23వ తేదీల్లో కమిటీ చైర్మెన్ మురళీధరన్ నేతృత్వంలోని స్క్రీనింగ్ కమిటీ ఢిల్లీలో సమావేశమై అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘంగా కసరత్తు చేసిన విషయం తెల్సిందే.దాదాపు మెజారిటీ స్థానాలకు ఒక్కో పేరు ప్రతిపాదించినట్లు తెలిసింది.ఇందులో భాగంగానే నేటి నుండి అభ్యర్థుల ఎంపిక పై ఢిల్లీలో కసరత్తు ప్రారంభం కానున్నది.

8న స్క్రీనింగ్ కమిటీ భేటీ అనంతరం 9న సీడబ్ల్యూసీ,10న ఎన్నికల కమిటీ వరుస సమావేశాలు నిర్వహించనున్నారు.ఈ క్రమంలో అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించడానికి కాంగ్రెస్ సిద్ధమవుతోంది. జిల్లాలో పరిశీలిస్తే సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఇద్దరేసి నాయకుల మధ్య తీవ్ర పోటీ ఉన్నట్టుగా గుర్తించారు. గతంలో జరిగిన రెండు సమావేశాల్లోనూ స్క్రీనింగ్ కమిటీ దీనిపై ఎలాంటి నిర్ణయానికి రాలేకపోయింది.ఆయా స్థానాల్లో నాయకుల పని తీరు, సర్వేల ఆధారంగా టికెట్ ఎవరికివ్వాలనే అంశంపై ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.అదేవిధంగా ఈ నియోజకవర్గాల్లో పార్టీ ఆధ్వర్యంలో మరోసారి 'ఫ్లాష్' సర్వే పూర్తి చేసినట్లు తెలుస్తోంది.కాంగ్రెస్‌లో టికెట్లు ఆశిస్తున్న వారు అధిక శాతంలో ఉండడంతో అసమ్మతి పేచ్చు మీరు తుందనే భావనతో జాబితా విడుదల చేయకుండా కాంగ్రెస్ పార్టీ జాప్యం చేస్తుందనే విమర్శలు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా ఉమ్మడి జిల్లాలో సూర్యాపేట టికెట్ హాట్‌టాఫిక్‌గా మారింది.ప్రధానంగా కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పేరుగాంచిన మాజీ మంత్రి,టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి టికెట్ తనదే అనే దీమాలో నిండు కుండలా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలోనే వున్నారు.కాంగ్రెస్‌లో వి.హనుమంతరావు, చిన్నారెడ్డి, దామోదర్‌రెడ్డి లు సీనియర్ నాయకులుగా ఉన్నారు. వీరి తర్వాతనే జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి అంతా కూడా దామోదర్‌రెడ్డికి జూనియర్ లే.ఈ క్రమంలో అధిష్టానాన్ని టికెట్ అడగడం, కోరడం దామన్న స్థాయి కాదని కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు.యథావిధిగానే సీనియార్టీ కోటాలో మొదటి జాబితాలోనే పేరు ప్రకటన ఉంటుందనే నమ్మకంతో దామోదర్‌రెడ్డితో పాటు కార్యకర్తలు ఉన్నారు.టీడీపీ నుండి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి కూడా పట్టువదలని విక్రమార్కుడిలా టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.తనకు గతంలో ఢిల్లీలోని 'వార్ రూమ్' లో ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ అగ్ర నాయకుల వద్ద పట్టు బడుతున్నారు.ఇందులో భాగంగానే స్టీరింగ్ కమిటీ సభ్యులను పలుమార్లు కలిసి మద్దతు కోరుతున్నారు.ఇదిగాక వాస్తు దృష్ట్యా కలిసి రావాలనే దృక్పథంతో రమేష్‌రెడ్డి హైటెక్ బస్టాండ్ ఎదురుగా ఉన్న తన నివాసాన్ని బస్టాండ్ వెనక్కు మార్చడం జరిగింది.కాగా ఢిల్లీలో మాత్రం ఇరువురికి కూడా సమాన స్థాయిలో మద్దతు ఉండడంతో అధిష్టానం ఫ్లాష్ సర్వేను నిర్వహించినట్టు తెలుస్తుంది.అధిష్టానానికి ఫ్లాష్ సర్వే అందించనున్న పేరే ఫైనలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.నేటి నుండి వరుసగా మూడు రోజుల పాటు ఢిల్లీలో జరిగే సమావేశాల అనంతరం 11,12వ తేదీల్లో అభ్యర్థుల ప్రకటన ఉండే అవకాశం ఉంది. వడపోత జాబితాను అధిష్టానం ప్రకటించకుండా నాన్చుడుధోరణితో వ్యవహరిస్తుండడంతో ఇక్కడి నాయకులు, కార్యకర్తలలో ఉత్కంఠ నెలకొంది.

మాయమాటలతో మళ్లీ మోసపోవద్దు

- కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపండి
- ఇందిరమ్మ రాజ్యం కోసం సమిష్టిగా కృషి చేయాలి
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పే మాయమాటలతో ప్రజలు మళ్ళీ మోసపోవద్దని, రానున్న ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపేందుకు సిద్ధం కావాలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం నకిరేకల్ పట్టణ శివారులోని సాయి ప్రియ హొటల్ ఆవరణలో పొంగులేటికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉండదని తెలిసినా కూడా నాడు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ గౌరవాన్ని పెంచడం కోసం నాడు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే నేడు మాయల ఫకీర్ కేసీఆర్ మాయ మాటలతో తొమ్మిదిన్నర ఏండ్లుగా ప్రజలను నమ్మిస్తూ మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. నీళ్లు నిధులు నియామకాలు జరుగుతాయని హామీలు గుప్పించిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. నిధులు లేక ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మాయమాటలతో పాలన సాగిస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపించే కాలం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జరగబోయే ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు ఎన్ని డబ్బు సంచులతో దిగిన ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఆశీర్వదించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజి సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, సర్పంచ్ వలిశెట్టి స్వప్న, నాయకులు జటంగి వెంకట నరసయ్య, యాసారపు వెంకన్న, యానాల లింగారెడ్డి, చెవుకొని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత గాదరి కిశోర్ కుమార్



- మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్

నవతెలంగాణ- అడ్డగూడూరు

అభివృద్ధి ప్రదాత గాదరి కిశోర్‌కుమార్ అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ అన్నారు. మండల పరిధిలోని డి రేపాక గ్రామంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సహకారంతో తోటబావి పూడ్చడానికి 3.5లక్షలు, పొతిరెడ్డి కుంట నుండి తెల్లగుండు రోడ్ ఫార్మేషన్ పనులకు 3లక్షలు,ఏటిగడ్డ కల్వర్ట్ పనులకు 2లక్షలు మంజూరు చేశారు. శనివారం ఈ పనులను ఆయన ప్రారంభించి మదట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మన అభిమాన నాయకుడు ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సహకారం తో గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి పనులను దశలవారీగా చేసుకుంటూ మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గడిచిన 9 యేండ్ల లో గ్రామాన్నీ ఎంతో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్న వీరస్వామి ,మాజీ సర్పంచ్లు కంచర్ల చలపతి రెడ్డి, సూరారం ఎల్లమ్మ బిక్షమయ్య, వార్డ్ సభ్యులు కర్ల వనమ్మ యాదగిరి, అండెం సత్యనారాయణ, చీరవేని సోమలక్ష్మి రామనర్సు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముక్కముల నర్సయ్య బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిప్పలపల్లి అంజయ్య అలకుంట్ల లింగయ్య ,చిప్పలపల్లి సైదులు, చిప్పలపల్లి నరేందర్, గొలుసుల ఉపేందర్,సూరారం నవీన్ ,బుడిగే రఘు,కన్న యాదగిరి బందెల కిష్టయ్య, బందేల శంకరయ్య,బుంగ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారులకు రూ.5లక్షల రుణాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో సుమారు 500 మంది కుటుంబాలు వివిధ ప్రాంతాల నుండి బతుకుదెరువు కోసం తోపుడుబండ్ల పైన పండ్ల వ్యాపారం చేస్తూ బతికీడుస్తున్న పేదలకు ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల రుణాలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సుమారు 500 మంది పండ్ల వ్యాపారులు సీఐటీయూ జెండాలు పెట్టుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం లేని వారందరికీ డబుల్ బెడ్ రూమ్ నుండి నిర్మాణం చేసి ఇవ్వాలని, ఆసరా పింఛన్ అందజేయాలని డిమాండ్ చేశారు. తోపుడు బండ్లపై ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఒంటి కాళ్లపై నిలబడి మల్ల వ్యాపారం చేస్తున్నామని వారి కడుపు కొట్టడానికి వ్యాపారస్తులే తిరిగి బండ్ల ముందు టాక్టర్లు ,ఆటోలు, టాటా ఏసీల ద్వారా క్వింటాలకొద్దీ పండ్లను కేజీలకు అమ్మి దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారస్తుల కోసం రానున్న కాలంలో పోరాటం చేస్తామని పేర్కొన్నారు.సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి ర్యాలీ నల్లాల బావి దగ్గర , పీఎస్ఆర్ సెంటర్, పాత బస్టాండ్, శంకర్ విల్లాస్ సెంటర్,కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ ర్యాలీ లో శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న,కిరాణా ఫ్యాన్సీ అండ్ మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ, సాయికుమార్,సంఘీభావం తెలిపారు.సంఘం అధ్యక్షురాలు పొలాగాని పద్మ ,పాపమ్మ ప్రధాన కార్యదర్శి కాశీమ్,చిత్రం భద్రమ్మ, సైదులు, నాగయ్య సురేష్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దామెర గ్రామంలోని హెచ్ఎండిఏ నిధులు రూ.30 లక్షలతో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో ఇచ్చిన హామీలన్నీ ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నాటికి మిగతా పనులన్నీ పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాల యాదవ్,సర్పంచ్ నారెడ్డి అండాలు,ఢిల్లీ మాధవరెడ్డి,ఉప సర్పంచ్ నిమ్మల మమత,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాదిరెడ్డి వెంకటరెడ్డి,సాతిరి భానుచందర్,బీ ఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కారింగు సతీష్, ఒంటెద్దు నవీన్,మాదిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శం

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మిర్యాలగూడ:అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆర్ అండ్ బీ నిధులు 2 కోట్ల రూపాయల నిధులతో మండలంలోని తుంగపహాడ్ నుంచి బాబుసాయిపేట వరకు నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు శనివారం శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు శంకుస్థాపన చేశారు. పంచాయత్‌రాజ్ శాఖ నిధులు 60 లక్షల రూపాయలతో సామ్యతండా, కుంటకింది తండా, కుర్య తండా గ్రామ పంచాయతిల్లో నిర్మించిన నూతన గ్రామ పంచాయతి భవనాలను ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ కిట్లను, బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను ఆడపడుచులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ధనవత్ చిట్టిబాబునాయక్, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పాక్స్ చైర్మెన్ శాగం ఆదిరెడ్డి, సర్పంచ్లు ధనావత్ సైదానాయక్, ధనావత్ సూర్య నాయక్, తేజవత్ సావిత్రి ధర్మ, మాలోతు రవీందర్ నాయక్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి, బనావత్ కాంతమ్మ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలు దేశానికి ఆదర్శం



- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

నవతెలంగాణ -యాదిరిగుట్ట రూరల్

కేసీఆర్ పథకాలు దేశానికి ఆదర్శం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలం లోని దాతరుపల్లి గ్రామంలో 7 లక్షలా 50 వేలా రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందన్నారు. దళితులు స్వంత కాళ్లపై నిలబడే విధంగా దళిత బంధు పథకంతో స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. దశల వారిగా పథకం అర్హులైన దళిత పేదలందరికీ అందిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత విద్యుత్, సాగు నీరు, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాల ద్వారా గ్రామాలలో సాగునీటి విస్తీర్ణం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమగని చిన్నపుల్లయ్య, ఉపసర్పంచ్ కాల్నే భాస్కర్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మెన్ ఉమ్మడి రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో కోటీ10 లక్షలతో సీసీ రోడ్లకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.2కోట్లా లక్షా 60వేలతో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంటేరు సువర్ణ ఇంద్రసేనారెడ్డి, ఉప సర్పంచ్ వాకిటి అమృత కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, జెడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య, పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండ బాల సిద్ధులు, గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



- ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాదాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం నాగార్జునసాగర్ విజయ్ విహార్‌లో నిర్వహించిన జనరల్ మెడిసిన్ డాక్టర్ల రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య నాగార్జున నడిగాడిన ప్రాంతం, బుద్ధిజం ప్రజ్వళ్లిన నాగార్జునసాగర్‌లో రాష్ట్ర స్థాయి జనరల్ మెడిసిన్ డాక్టర్ల రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్మెన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ మంద రఘు వీర్, బిన్ని, డాక్టర్లు పాల్గొన్నారు.



అలుపెరగని పోరాటయోధుడు మేదరమెట్ల సీతారామయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-గరిడేపల్లి

కమ్యూనిష్టు ఉద్యమ ంలో అలుపెరగని పోరాట వీరుడు మేదరమెట్ల సీతారా మయ్య అని మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం గరిడేపల్లి మండల వెల్లండ గ్రామంలో సీతారా మయ్య 26వ వర్థంతి సందర్భంగా ఆపార్టీ పతాకాన్ని సీతారామయ్య సతీమణి అనసూయమ్మ ఆవిష్కరించారు.అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1924లో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన బాల్యం నుండే పోరాట మార్గాన్ని ఎంచుకున్నాడు. 15 ఏళ్ల యస్సు నుండి పాటలు పాడడం, నాటకాలు వేయడం , రామాయణం, భారతం, భాగవతం చదివేవారని వెల్లండ అంటే విప్లవ ఉద్యమాలకు పురిటిగడ్డ అన్నారు. అది నాటికి, నేటికి వామపక్ష ఉద్యమాల జిల్లా ఆ దండలో దారం లాగా ఉద్యమించిన విప్లవ యోధులు కామ్రేడ్ మెదరమెట్ల సీతారామయ్య అన్నారు.ఆయన జీవితం విప్లవ రాజకీయాలతో పెనవేసుకుందన్నారు.ఆయన ఆశయాలు సాధించడం కొరకు కమ్యూనిస్టు కార్యకర్తలు ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ యాకుబ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్, పల్లె వెంకట్‌రెడ్డి, వట్టెపు సైదులు, ఎం.ముత్యాలు, దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, యూటీయఫ్ నాయకులు, బంగారయ్య, మండల కమిటీ సభ్యులు, యానాల సోమయ్య, సుశీల, భిక్షమయ్య, మట్టయ్య, అర్జున్, నందిగామ సైదులు, ఆర్.బ్రహ్మం, ఆర్.వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే లబ్దిదారుల ఎంపిక

- అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



గ్రామసభల ద్వారానే దళితబంధు, గృహలక్ష్మి పథకాల లబ్దిదారుల ఎంపిక నిర్వహిస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి దళిత బంధు పథకాల పైన చాలామందికి అపోహలు వాటికి తోడు అనుమానాలు కూడా ఉన్నాయి అన్నారు. దళిత బంధు పథకం విడతల భారీగా వస్తుంది అని మొదట విడతగా 100 యూనిట్లు వచ్చాయని రెండవ విడతగా నియోజకవర్గ మొత్తం 1100 మంది లబ్ధిదారులను అధికారుల సమక్షంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. ఎంపిక విధానం అధికారులకు బాధ్యత అప్పజెప్పినట్లు తెలిపారు. దళిత బంధు పథకం లబ్దిదారుడి కి యూనిట్ రూపంలో ఉంటుందే తప్పా నగదు రూపంలో ఉండదని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. గృహలక్ష్మికి నియోజకవర్గ వ్యాప్తంగా 6000 మందిని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని కూడా గ్రామసభల ద్వారా అధికారుల సమక్షంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ పథకం ఆగస్టు నెలలో మొదలైంది అని తెలిపారు అప్పుడు అప్లై చేయని వారు తాసిల్దార్ కార్యాలయంలో గృహలక్ష్మికి, ఎంపీడీవో కార్యాలయంలో దళిత బందుకు అప్లై చేయవచ్చని తెలిపారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ఆ పథకం ఇస్తా ఆశ చూపి డబ్బులు గుంజుతున్నారు అని ఈ విషయం మా వద్దకు వచ్చింది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం అన్నారు. విడతలవారీగా అందరికీ న్యాయం చేస్తామని తెలియజేశారు.

పేదలకు నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు



- కనీస వేతనం ఇవ్వాలని సమ్మెలోకి ఆరోగ్యశ్రీ మిత్రాలు

నల్లగొండ కలెక్టరేట్:నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించే ఆరోగ్యశ్రీ సేవలకు అంతరాయం ఏర్పడింది. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడంలేదని వారు సమ్మె చేయడానికి సిద్ధం కావడంతో రోగులకు అందించే సేవలు నిలిచిపోయాయి. 16 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీలో విధులను నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవ చేస్తున్న కనీస వేతనం ఇవ్వకుండా, ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయకపోవడంతో ప్రభుత్వంపై విసుకు చెందిన ఆరోగ్య మిత్రాలు సేవలు చేయలేమని చేతులెత్తేశారు. సమస్యల సాధనకై సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 48 మంది ఆరోగ్యశ్రీలో పనిచేసే ఆరోగ్య మిత్రలు హైదరాబాదులోని బంజర హిల్స్‌లో గల ఆరోగ్యశ్రీ టెస్ట్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి శుక్రవారం తరలి వెళ్లారు. దీంతో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రితో పాటు, పలు ప్రయివేట్ ఆస్పత్రిలో ఉన్న ఆరోగ్యశ్రీ కౌంటర్లు ఖాళీ అయ్యాయి. 16 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అతిగతి లేదంటూ ఆవేదన చెందుతున్నారు. ప్రతిరోజు ఆరోగ్యశ్రీ కింద భారీగానే శస్త్ర చికిత్సలు జరుగుతాయి. అంతేకాకుండా ఇతర వైద్య సేవల కోసం వచ్చే వారి సంఖ్య కూడా భారీగానే ఉంటుంది. వారందరికీ ఆరోగ్యశ్రీలో పనిచేసే ఆరోగ్య మిత్రాలు ఓపి రిజిస్ట్రేషన్, కౌన్సిలింగ్, పేషంట్ కేర్ ఇలా వివిధ రకాల సేవలను అందిస్తూ ఉంటారు. అయితే వీరంతా సమ్మెకు సిద్ధం కావడంతో సేవలు స్తంభించాయి. తప్పనిసరి పరిస్థితులలో సమస్యల సాధనకై సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని శనివారానికి రెండు రోజులుగా సేవల అంతరాయానికి చింతిస్తున్నామని ప్రజలు సహకరించాలని పలువురు ఆరోగ్య మిత్రాలు కోరుతున్నారు.

ప్రధాన డిమాండ్లు

ప్రస్తుతం ఇస్తున్న 15,600 వేతనాన్ని 28 వేలకు పెంచాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. చనిపోయిన ఆరోగ్య మిత్రలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. టీఏ డీఏలు ఇవ్వాలి. ఏజెన్సీని రద్దుచేసి ఆరోగ్య హెల్త్ కేర్ ట్రస్ట్‌గా గుర్తించాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డుల ఈ కేవైసీ బాధ్యతలను నిర్వర్తిస్తున్నందుకు అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యక్రమంలో శనివారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మండలంలోని పెద్దవూర, కొత్తగూడెం, ఈదులగూడెం గ్రామాల సంబంధించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘనికి సంబందించిన నామినేషన్లు నేటి నుంచి 12 వ తేదీ వరకు జరగనున్న నామినేషన్‌లో భాగంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మెన్ పదవి కోసం మొదటి నామినేషన్‌ను అటికం యాదగిరి ముదిరాజ్ దాకలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మెన్‌గా తనను ఎన్నుకుంటే మండలంలో మత్స్య పారిశ్రామిక సహకార అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు. ఎన్నికలకు రాజకీయ రంగు పులిమారని,అయితే తాను మాత్రం రాజకీయాలకు అతీతంగా డైరెక్టర్ల సహకారాలతో మత్స్య పారిశ్రామిక సహకార అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

అవకతవకలపై విచారణ జరిపాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మీ పథకాల్లో జరిగిన అవినీతిపై విచారణ చేయాలని మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ డిమాండ్ చేశారు.శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ దళిత,బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలలో కమీషన్ల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.బీఆర్ఎస్‌కు సంబంధించిన అనర్హులైన వారికి పథకాలను మంజూరు చేశారని ఆరోపించారు.దళిత బంధు పథకంలో 30శాతం కమీషన్ తీసుకొని యూనిట్ల మంజూరు చేస్తున్నారని ఆరోపించారు.



సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్ల పనులకు మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శంకుస్థాపన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏడవ 9 వ, 12 వ వార్డులలో సీసీరోడ్లు నిర్మిస్తున్నట్టు తెలిపారు.అనంతరం గ్రామ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్‌రెడ్డి పద్మావతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, ఇర్ల నారపరెడ్డి, మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, ఎస్‌కె.వజీర్, ఎండి మౌలానా, ఎస్‌కే జానీ, ఎస్‌కె.బికాన్, కాసాని సత్యం, బండి చిన్నకోటయ్య, జాబిశెట్టి నాగప్రసాద్, బండిసత్యం, బల్గూరి దుర్గయ్య, బండిసైదులు, వెంకట్రావు, పాపిశెట్టి సత్యం, అంచూరి శ్రీధం రెడ్డి, ఆత్కూరి నాగేశ్వరరావు, కుర్ర వెంకన్న, గంగయ్య సత్యనారాయణ, మదర్, గోపయ్య, గోపిరెడ్డి, ఎస్ కే నాగులు మీరా, నర్సిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ, మలేరియాలతో ప్రజలకు ఇబ్బందులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

డెంగ్యు, మలేరియాలతో మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజల ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి రణపంగ కృష్ణ విమర్శించారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు విష జ్వరాలతో బాధపడుతుంటే అధికారులు ఏమాత్రం స్పందించే పరిస్థితిలో లేరన్నారు.వెంటనే అధికారులు స్పందించి డెంగ్యు, మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ప్రజాప్రతినిధులు గ్రామాల్లో డ్రయినేజీల్లో బ్లీచింగ్‌ఫౌడర్ వేసి పారిశుధ్యాన్ని కాపాడాలన్నారు.గ్రామాల్లో ఇంటికొక మనిషి జ్వరంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-తుంగతుర్తి

క్రీడలు శారీరకదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని తుంగతుర్తి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలత అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈమీట్‌లో 12 రకాల క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా సూర్యాపేట జనగామ యాదాద్రి జిల్లాల క్రీడాకారులు దాదాపు 800 మంది పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరికిషోర్ కుమార్ తన వంతుగా రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడినల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ పాల్గొన్నారు.

'హోంశాఖ మంత్రిని మంత్రివర్గం నుండి తొలగించాలి'

నవతెలంగాణ-దామరచర్ల

హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీని మంత్రివర్గం నుండి తొలగించాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్‌నాయక్ డిమాండ్ చేశారు. దామరచర్లలో శనివారం నిర్వహించిన గిరిజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ అనే అహంకారంతో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వ ఉద్యోగుస్తులపై విరుచుకు పడుతున్నారని తెలిపారు. నిన్న హైదరాబాదులో తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి వెళ్ళిన మంత్రి మహమ్మద్ అలీ ఆయన వ్యక్తిగత గన్ మెన్ అయిన ఎస్టీ గిరిజన జాతి చెందిన వ్యక్తిని అకారణంగా చంప మీద కొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.రానున్న ఎన్నికల్లో ఇటువంటి ప్రజాప్రతినిధులకు, నాయకులకు ప్రజానికం తగిన బుద్ధి చెప్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు పాపా నాయక్, ఎర్రనాయక్ ,శ్రీను , విజయ్ ,సురేష్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే హక్కులు సాధించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కార్మికులు ఐక్య ఉద్యమాలతోనే హక్కులు సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు.శనివారం హుజూర్‌నగర్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని కార్మికులకు సంఘీంభావం తెలిపి మాట్లాడారు.ఈకార్యక్రమంలో ఎల్లావుల సూరమ్మ, పిల్లుట్ల లక్ష్మి, సత్యవతి, మంగమ్మ, ఉదారి దేశ్ మని, పద్మ, విజయలక్ష్మి, వెంకటమ్మ ,జి .లక్ష్మి , నాగమణి, విశాలాంధ్ర, లక్ష్మి, సరిత, సామ్రాజ్యం, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

పెన్‌పహాడ్ :ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని చిత్తశుద్ధి లేదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ విమర్శించారు. మండల కేంద్రంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అమ్మని, ధనలక్ష్మి, శ్రావణి, సరస్వతి, సాయమ్మ, రంగమ్మ, మహబూబా, రంగమ్మ సీతమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..

మునగాల:మధ్యాహ్నభోజన కార్మికులు డీఈఓ అశోక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మధ్యాహ్నభోజన కార్మికులు నాగమ్మ, జె.సైదమ్మ, లింగమ్మ,సుభద్ర, సువార్త, లక్ష్మీ,భద్రమ్మ, నర్సమ్మ, రంగమ్మ, సరోజన, స్వప్న, కోటమ్మ, మణి, ధనమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

మఠంపల్లి : మధ్యాహ్నభోజన కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఆర్ఐ సుజిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతుబాలునాయక్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్‌మియా, పొడిచెట్టి రాము, శాంతకుమారి, ధనమ్మ,గోవిందమ్మ,లక్ష్మి, లచ్చిరాం, సత్యవతి, నీల,సాలమ్మ, సువార్తమ్మ, భద్రమ్మ, సైదమ్మ,సునీత, సైదులు,బుజ్జి,వీరమ్మ,ఎంకమ్మ పాల్గొన్నారు.



మఠంపల్లిలో...



కాళేశ్వరం జలాలతో మండలం సస్యశ్యామలం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాళేశ్వరం జలాలతో మండలం సస్యశ్యామలమైందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో చీదెళ్ల డబుల్ బెడ్రూం ఇళ్ళ ఎంపిక కార్యక్రమంలో వారు మాట్లాడారు. చీదెళ్ళ గ్రామంలో 2019లో నిర్మించిన 124 డబుల్ బెడ్రూం గృహాలకు 260 మంది అప్లికేషన్ చేసుకోగా రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పరిశీలన అనంతరం 142 మందిని అర్హులుగా తేల్చారన్నారు.తహసీల్దార్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ 142 మందిని డ్రా పద్ధతిలో 100 మందిని ఎంపిక చేసి మిగిలిన 25 ఇండ్లు కొద్దిపాటి మరమ్మతుల అనంతరం పంపిణీ చేస్తామనితెలిపారు.ఎస్సై వెంకన్నగౌడ్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, గుర్రం అమృతరెడ్డి, ఉపసర్పంచ్ బిజిగ గోపి, కీర్తి వెంకట్రావు, కీర్తి యలమంచయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు ఐటీ కళ : మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

ఐటీ హబ్ ద్వారా ఇంజనీరింగ్ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి స్థానిక దురాజ్‌పల్లిలో గల ఐటీ హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టాస్క్ ఆధ్వర్యంలో 45 రోజులపాటు మొదటి బ్యాచ్ 500 మందికి ఈరోజు నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు.ప్రతివారు కూడా ఉద్యోగ ఉపాధి పొందేలా ఉద్యోగానికి అవసరమైన శిక్షలను అందించాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ కు దీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కూడా ఐటీ టవర్‌ను ప్రారంభించనున్నామని అదే విధంగా జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా పదివేల మందికి పైగా ఉపాధి అవకాశాలు త్వరలో లభించనున్నాయని ఆయన వెల్లడించారు. ఒకప్పుడు ఉద్యోగ ఉపాధి కోసం హైదరాబాద్ బెంగళూరు వంటి నగరాలకు నిరుద్యోగ యువత ఇతర దేశాలకు కూడా వెళ్లేవారని అయితే అదే స్థాయిలో అలాంటి సౌకర్యాలు ఉద్యోగాలు అన్ని ప్రస్తుతం సూర్యాపేటలోనే లభించడం అందరికీ అవకాశాలు రావడం తెలంగాణ ప్రభుత్వం వచ్చినాకే సాధ్యమైందని తెలిపారు. ప్రభుత్వ సహకారంతోనే మరిన్ని అవకాశాలు కూడా వచ్చే విధంగా కొత్త కొత్త కంపెనీలను కూడా ఇక్కడికే తెచ్చి శిక్షణ ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సాఫ్ట్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో 50 మంది ఇంజనీరింగ్ యువతకు ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి అందజేశారు.ఈ సమావేశంలో నలగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, టాస్క్ సి ఈ ఓ శ్రీకాంత్ సిన్హా, అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, ఆర్డీవో వీర బ్రహ్మాచారి, తహసిల్దార్ శ్యామ్, రంగారావు, సుందర్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, ఉపాధి కల్పనా అధికారి మాధవరెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు ,ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న యువత పాల్గొన్నారు.



ఎక్సైజ్ దాడుల్లో 15 లీటర్ల నాటుసారా, బెల్లం స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ సమావేశంలో భాగంగా శనివారం మేళచెరువు మండలం ఎక్సైజ్ దాడులు పోలీస్ ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించినట్లు హుజూర్ నగర్ ఆబ్కారి సర్కిల్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు.ఈ దాడుల్లో సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. మేళ్లచెరువు మరియు చింతలపాలెం మండలం మేళ్లచెరువు మండలంలోని హేమ్లాతండా, కప్పలతండా, దుబ్బతండా, చింతలపాలెం మండలంలో దాడులు నిర్వహించారన్నారు. దాడుల్లో ఎనిమిది వందల లీటర్ల బెల్లం పానకం, 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు.అదేవిధంగా హేమ్లాతండాకు చెందిన భూక్యా బాలమ్మ, భూక్యాసోమ్లా, శంకర్‌లపై కేసు నమోదు చేశామన్నారు.అదేవిధంగా జగ్గయ్యపేట నుండి కొత్తతండాకు తరలిస్తున్న 200 కేజీల బెల్లం స్వాధీనం చేసుకొని ఆటోను సీజ్ చేశామన్నారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐలు దివ్య, వెంకన్న, జగన్, పోలీస్ ఎస్‌ఐలు మధు, రవి ,నాగరాజు, వీరయ్య, పాల్గొన్నారు.

రైతులకు అండగా పీఏసీఎస్ చందుపట్ల బ్యాంక్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రైతులకు విత్తనాలు ఎరువులు అందించడంతోపాటుగా ధాన్యం కొనుగోలు చేసి పీఎస్ స్ బ్యాంకు రైతులకు అండగా ఉంటుందని చందుపట్ల సింగిల్ విండో బ్యాంకు చైర్మెన్ ఎలిమినేటి మల్లారెడ్డి అన్నారు. శనివారం బ్యాంకు పరిధిలోని ఎర్రంపల్లి గ్రామంలో గతంలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రంలో యాడి క్లీనింగ్ చేస్తూ విద్యుత్ శాఖ గుర్రై గడ్డల కృష్ణస్వామి చనిపోగా, ఆయన కుటుంబానికి నష్టపరిహారం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే చందుపట్ల సింగిల్ విండో బ్యాంకు రెండో అతిపెద్ద బ్యాంక్ అన్నారు. బ్యాంకు పరిధిలో చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పటికీ రైతులకు సహకారం అందించడంలో ముందు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు బల్గూరి మధు సూధన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, పల్లెర్ల స్వామి, తోటకూరి శంకరయ్య, శ్రీ చింతల వెంకట్ రెడ్డి, భూర్గా సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి, సంఘ సీఈవో దంతూరి. నరసింహ , సిబ్బంది నల్లమాసు రాములు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ పరీక్షల్లో సత్తా చాటిన ఎన్‌బీఆర్ ఫౌండేషన్ విద్యార్థులు

మిర్యాలగూడ:తెలంగాణరాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) ఇటివలే విడుదల చేసిన కానిస్టేబుల్ తుది రాత పరీక్షల ఫలితాలలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 20 మంది సివిల్, ఏఆర్ విభాగాల్లో ఎంపిక కాగా, ఒకరు ఏఆర్ ఎస్సైగా ఎంపికయ్యారు. వారు శనివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్దార్థని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్దార్థ వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ బైరం బుచ్చయ్య(సంపత్), మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ధనవత్ చిట్టిబాబునాయక్, ఉపాధ్యాయులు సుద్దుల సైదులు, వెంకటరత్నం, శిరసన గండ్ల శ్రీకాంత్ చారి, గ్రంథాలయ ఇన్‌చార్జి కుమ్మరికుంట్ల సుధాకర్, పోలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని దామెర గ్రామానికి చెందిన అబ్బనగోని నర్సింహ శనివారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి నర్సింహ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కాటం సైదులు బోరు బండి మీద నుండి కింద పడి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమాలలో దామెర మాజీ సర్పంచ్ పొలగొని శ్రీను, నరసింహులగూడెం సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్ సాగర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సపవత్ సర్దార్ నాయక్, దామెర బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బచ్చనబోయిన పెద్దులు, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, బొట్టు జగన్, అబ్బనగోని నర్సింహ్మా, పోలే నరసింహ్మా, మండలి నర్సింహ్మా, పూదరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

'విశ్వకర్మలకు టికెట్ కేటాయించాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జనాభా దామాషా ప్రకారం విశ్వకర్మలకి 6 నుండి 7 సీట్లు కేటాయిస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో ప్రకటించారని బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జ్ కొల్లోజు వినోదాచారి గుర్తు చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వినోదాచారి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ నల్లగొండ అసెంబ్లీ నుండి విశ్వకర్మ వర్గానికి చెందిన తనకు టికెట్ కేటాయించాలని కోరారు. 6 నుండి 7 సీట్లు విశ్వకర్మలకు ఇస్తానన్న మాటల్లో భాగంగా తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దామరచర్ల

మిర్యాలగూడలో ఈ నెల 10వ తేదీన నిర్వహించే మంత్రి తారకరామారావు సభకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని డీసీఎంఎస్ వైస్ ఛైర్మెన్ డీ.నారాయణరెడ్డి కోరారు. మండలంలోని గోన్యా తండాలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సచిన్ రాంసింగ్, సైదా తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన మాచర్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు యాసారపు వెంకన్న, సిగ శ్రీను, కొండ వెంకన్న, చంద్రమౌళి, కాంపాటి శ్యామ్, చెవుగోని శీను ఉన్నారు.

శివన్నగూడ-నామపురం రోడ్డుకు మోక్షం మెప్పుడో

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని శివన్నగూడ గ్రామం నుండి నామపురం వరకు వెళ్లే రోడ్డు దాదాపు పది కిలోమీటర్ల మేర పూర్తిగా ధ్వంసమై, కంకర తేలి, గుంతలుగా మారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతుందని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. సంవత్సరాలు గడుస్తున్నా నిత్యం ప్రమాదాలు జరుగుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులుగాని, సంబంధిత అధికారులుగాని పట్టించుకోవడంలేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజవర్గంలో నిత్యం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న నామాపురం- శివన్నగూడ రోడ్డును మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో పలుమార్లు సమస్యను ఎమ్మెల్యేకు వివరించిన నిధులు మంజూరు అయ్యాయని, రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని చెప్పిన నేటికీ ఆ ఉసే ఎత్తటం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నిత్యం ప్రమాదాలకు నిలువుగా ఉన్న శివన్నగూడ-నామపురం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

ఎటు పాయే విద్యార్థి ఉద్యమ త్యాగాలు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ



మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈనెల 11న ఉదయం 11 గంటలకు మర్రిగూడ మండల కేంద్రంలోని శాలివాహన జూనియర్ కళాశాలలో నిర్వహించే "ఎటు పాయే విద్యార్థి ఉద్యమ త్యాగాలు" ఉద్యమకారుల సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షులు నారపాక అంజి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ మునుగోడు నియోజకవర్గ చైర్మెన్ మాల్గ యాదయ్య, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇంచార్జ్, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,మహిళా సంఘాలు, విద్యావంతులు, మేధావులు, జర్నలిస్టులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేందర్ యాదవ్,తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి అధ్యక్షులు కోరే సాయిరామ్, బైండ్ల హక్కుల పోరాట సమితి ఏర్పుల యాదయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్డే వెంకటేష్ మాదిగ,బీసీ విద్యార్థుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మండల యాదగిరి యాదవ్, నాగిళ్ల మారయ్య,అంబాల రవి గౌడ్, వెంకటాచారి బీసీ నాయకులు,శ్రీకాంత్, తదితరులు, పాల్గొన్నారు.

తీరిన సోలిపురం శోకం

- సోలిపురం బ్రిడ్జికి రూ.4 కోట్ల 45 లక్షల నిధులు మంజూరు
- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన సోలిపురం గ్రామస్తులు

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని మండల కేంద్రానికి కూతబెట్టు దగ్గరలో ఉన్న సోలిపురం గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక ఆ గ్రామానికి వెళ్లే ఆ గ్రామ ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడేవారు. మునుగోడు నుండి ఆ గ్రామానికి వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో పాటు వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామం మీదుగా వచ్చే వాగుని దాటలేని పరిస్థితిలో చండూరు మండలంలోని బోడంగపర్తి గ్రామా మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడేది. ఆ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఇబ్బందులకు గురయ్యేవారు. ఏ ఎన్నికలు వచ్చిన ఆ గ్రామ ప్రజలంతా మా గ్రామానికి బ్రిడ్జి వేయాలని ప్రాధేయపడేవాళ్లు ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో ఆ గ్రామం అంతా ఒకటే మా గ్రామానికి బ్రిడ్జి కావాలని ఒకే ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వానికి మొర పెట్టుకోవడంతో ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు కోట్ల 45 లక్షల నిధులను మంజూరు చేయడంతో ఆ గ్రామ ప్రజలంతా దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న ఆ గ్రామ సమస్యను పరిష్కారం చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కోర్ట్ హాల్స్ బిల్డింగ్ పనులను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా కోర్టులో నిర్మిస్తున్న కోర్టు హాల్స్ బిల్డింగ్ పనులను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ పరిశీలించి చర్చించారు. ఆర్ అండ్ బి అధికారులు బిల్డింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయలన్నారు. అందులో భాగంగా పార్టిషన్, లిఫ్టులను వెంటనే ఏర్పాటు జరిగేలా చూడాలన్నారు. కోర్టు సముదాయంలో నీ రోడ్లను విస్తరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కోర్టు ప్రాంగణంలో పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్జి జయరాజు, ఆర్ అండ్ బి ఈ.ఈ.నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డా .కె.వి.రమణాచారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం అందించడం హర్షనీయం

ఎన్నికల స్టంట్ కాకుండా చూడాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-దామరచర్ల



ఒకటి నుండి పదవతరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠ శాలవిద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడం హర్షణీయమేనని, కాని ఎన్నికల స్టంట్ కాకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వీరన్న నాయక్ అన్నారు. దామరచర్లలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కానీ ఈ పథకం అమలులో అనేక అనుమానాలు ఉన్నట్లు చెప్పారు. దీనిని మధ్యాహ్న కార్మికులకు అప్పజెప్పి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, అంజి రమేష్, సంజయ్, శ్రీకాంత్, దివ్య ప్రియ ,శరణ్య అఖిల సంధ్య , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు పట్ల నకిరేకల్ బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. శనివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అక్కినేపల్లి వీరస్వామి, ఏజీపి నోముల మనోహర్, న్యాయవాదులు పులి పాపయ్య, పోతుల మల్లయ్య, దొడ సోమయ్య, నోముల కేశవరాజు, పేర్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన అమరోజు క్రిష్ణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అతనికి వైద్య అవసరాల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా రూ. 8 లక్షల ఎల్‌ఓసీ చెక్కును శనివారం అతని కుమారునికి నకరేకల్‌లోని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు లక్ష్మయ్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కార్యదర్శిపై కలెక్టర్‌కి ఎందుకు ఇంత ప్రేమ.?'

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి పై ఎందుకు ఇంత ప్రేమని దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య ప్రశ్నించారు. శనివారం చింతపల్లి మండలంలోని కురుమేడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి ప్రజాప్రతినిధులు అధికారులు ఎందుకు కపటి ప్రేమ చూపిస్తున్నారన్నారు. కురుమేడు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిని ఎందుకు వెలికి తీయడం లేదని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న వృద్ధురాలు తల్లి, దివ్యాంగురాలైన మహిళ పై ఎందుకు మమకారం లేదన్నారు. తక్షణమే పై అధికారులు చర్య తీసుకుని పంచాయతీ కార్యదర్శి విష్ణుపై చర్య తీసుకుని వికలాంగురాలు, వృద్ధ తల్లికి న్యాయం చేయాలని కోరారు.

హోం మంత్రి దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ సహనం కోల్పోయి తన వ్యక్తిగత గన్మెన్‌పై దాడి చేయడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా ఉపాధ్యక్షులు కోడి బియ్యం ప్రసాద్ అన్నారు. శనివారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్‌లో మంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పే ఘటనలో మంత్రి మహమూద్ అలీ సభ సమక్షంలో గన్మెన్‌పై దాడి చేయటం ప్రజాస్వామ్యం పట్ల వీరికి ఏపాటి గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే హోం మంత్రి మహబూబ్ అలిని మంత్రి పదవి నుండి బర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొల్లోజు వినోద్‌చారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, బీవీఎఫ్ నాయకులు పెరిక బిలాస్, జిల్లా స్వేరో నాయకులు అనుముల సురేష్, నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి, మిర్యాలగూడ ఇన్‌చార్జి క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి సూరారం రాంప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బొజ్జ నరసింహ, కొత్తపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశాల ముందు ధర్నా

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలోని పశు వైద్యశాల ముందు శనివారం గొర్రెల పంపిణీ యూనిట్ల దరఖాస్తుదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఒక్కొక్కరం ఒక్కో యూనిట్‌కి 43,750 రూపాయల చొప్పున డీడీ కట్టి గొర్రెల యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నామని, తమకంటే వెనక దరఖాస్తు చేసుకున్న 70 మందికి గొర్రెల యూనిట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. డాక్టర్ పాల్ అధికార పార్టీ నాయకులకు ఏజెంట్‌గా మారి వారు చెప్పినట్లుగా యూనిట్లను మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అతనిపై చర్య తీసుకుని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, ఉషయ్య, మల్లేష్, శివరాజ్, సోమయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో శనివారం బతుకమ్మ చీరలను మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరూ ఉచితంగా చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, మునిసిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.